

www.vibharenews.com

విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | మంగళవారం 18 మే 2021 | సంపుటి : 02 | సంచిక :305 | పేజీలు : 4 | వెల : రూ 3-00

## చంద్రబాబు డైరెక్షన్‌లోనే ఇదంతా: మిథున్‌రెడ్డి

తాడేపల్లి: రఘురామకృష్ణంరాజు చర్యల వెనుక టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఉన్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మిథున్‌రెడ్డి అన్నారు. బాబు డైరెక్షన్‌లోనే రఘురామ పని చేస్తున్నారని, బెయిల్ రాకపోవడంతోనే కొత్త డ్రామాలకు తెరతీశారని విమర్శించారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. మిథున్‌రెడ్డి మాట్లాడుతూ..“రఘురామకృష్ణంరాజు అకారణంగా ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారు. కుటుంబసభ్యులను కూడా పావులుగా వాడుకుంటున్నారు. ప్రాణహాని ఉందంటూ కేసును డైవర్ట్ చేసేందుకు యత్నిస్తున్నారువవ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక టీడీపీ నేతలు అరెస్టైనప్పుడు కూడా ఇంత హడావిడి చేయని చంద్రబాబు.. ఇప్పుడు మాత్రం హైరానా పడుతున్నారని ఎద్దేవా చేశారు. పోలీసులు కొట్టలేదని వైద్య బృందమే కోర్టుకు నివేదిక ఇచ్చిందన్న మిథున్‌రెడ్డి.

# ఏపీలో ఈ నెలాఖరు వరకు కర్ఫ్యూ పొడిగింపు

### ఫలితాలు రావాలంటే కనీసం 4 వారాలు కర్ఫ్యూ ఉండాలి

### ఆరోగ్యశ్రీ పథకంలోకి బ్లాక్ ఫంగస్ వ్యాధిగ్రస్తులు



అమరావతి రాష్ట్రంలో కోవిడ్?19 నియంత్రణ, నివారణ, వ్యాక్సినేషన్పై క్యాంప్ కార్యాలయంలో సీఎం వైయస్ జగన్ సమీక్ష నిర్వహించారు. సమీక్ష సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఫీవర్ సర్వేలో గుర్తించిన వారికి పరీక్షలు నిర్వహించండి. ఆ పరీక్షల్లో వైరస్ ఉందని తేలిన వారికి తగిన వైద్య సదుపాయాలు కల్పించండి. అలాగే మందులు కూడా అందించండి. కోవిడ్ కేర్ సెంటర్లలో సదుపాయాలపై దృష్టి పెట్టాలి. వాటిలో అన్ని సదుపాయాలు కల్పించాలి.బ్లాక్ ఫంగస్:కాగా డయాబెటిక్, విపరీతంగా స్టెరాయిడ్స్ వల్ల బ్లాక్ ఫంగస్ వచ్చే అవకాశాలున్నాయని, రాష్ట్రంలో ఇప్పటి వరకు 9 బ్లాక్ ఫంగస్ కేసులను గుర్తించామని సమావేశంలో అధికారులు వివరించగా, ఆ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని సీఎం వైయస్ జగన్ ఆదేశించారు.ఆరోగ్యశ్రీ లోకి..:బ్లాక్ ఫంగస్ వ్యాధిగ్రస్తులకు ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్యం అందించాలని సీఎం ఆదేశించారు. బ్లాక్ ఫంగస్ను ముందుగానే గుర్తించేందుకు ప్రోటోకాల్ ఏర్పాటు చేసుకోవాలని నిర్దేశించారు. అదే విధంగా బ్లాక్ ఫంగస్ వ్యాధిగ్రస్తులకు వెంటనే ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందించడానికి కూడా అనుమతులను వెంటనే ఇచ్చేలా తగిన ప్రోటోకాల్ ఏర్పాటు చేసుకోవాలన్న సీఎం అన్నారు. బ్లాక్ ఫంగస్ చికిత్స కోసం నోటిఫైడ్ ఆస్పత్రులను గుర్తించాలన్నారు.నెలాఖరు వరకు కర్ఫ్యూ:రాష్ట్రంలో కర్ఫ్యూను నెలాఖరు వరకూ పొడిగించాలని సీఎం ఆదేశించారు. ఫలితాలు రావాలంటే కనీసం నాలుగువారాలు కర్ఫ్యూ ఉండాలి. మనం కర్ఫ్యూ విధించి సుమారు 10 రోజులే దాటింది. యథాతథంగా కర్ఫ్యూ సమయం, నియమావళి అమలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కేసులు పెరగకుండా చర్యలు తీసుకోవాలి. వాలంటీర్లు, ఆశా వర్కర్లు, సచివాలయాల వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించుకోవాలని అన్నారు. కోవిడ్ కారణ ంగా తల్లిదండ్రులు ఎవరైనా చనిపోతే వారి పిల్లలను ఆదుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఆ మేరకు తగిన కార్యాచరణ రూపొందించాలని నిర్దేశించారు. కోవిడ్తో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల పేరు మీద కొంత మొత్తాన్ని డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీ ప్రతి నెలా వారి కనీస అవసరాలు తీర్చేలా ఆలోచన చేయాలని అధికారులకు సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం కోవిడ్ పరిస్థితి, వైద్య సదుపాయాలను సమీక్షా సమావేశంలో అధికారులు వివరించారు.రాష్ట్రంలో బెడ్లు?సదుపాయాలు: రాష్ట్ర వ్యాప్తంగా ప్రసుత్తం 625 కోవిడ్కేర్ ఆస్పత్రులలో 47,825 బెడ్లు ఉన్నాయని, వాటిలో 38,492 బెడ్లు ఆక్యుపైడ్ కాగా, వారిలో 25,539 మంది ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందుతున్నారని సమీక్షా సమావేశంలో అధికారులు వెల్లడించారు. కోవిడ్ ఆస్పత్రులలో ప్రస్తుతం 6,576 ఐసీయూ బెడ్లు. 23,463 నాన్ ఐసీయూ ఆక్సీజన్ బెడ్లు. 17,246 నాన్ ఐసీయూ నాన్ ఆక్సీజన్ బెడ్లు. 3,467 వెంటిలేటర్లు ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇంకా 115 కోవిడ్ కేర్ సెంటర్లలోని 52,471 బెడ్లలో 17,417 ఆక్యుపైడ్ అని వారు వివరించారు.ఆక్సీజన్ సరఫరా: రాష్ట్రానికి ప్రస్తుతం 590 మెట్రిక్ టన్నుల కేటాయించగా, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులన్నింటిలో కలిపి రోజూ 590 మెట్రిక్ టన్నుల నుంచి 610 టన్నుల వరకు ఆక్సీజన్కు డిమాండ్ ఉందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి రోజూ ఒక ఆక్సీజన్ ఎక్స్ప్రెస్ 80 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో జామ్నగర్ నుంచి కేటాయించాలని కేంద్రాన్ని కోరుతున్నామని, అదే విధంగా రోజూ కనీసం 130 మెట్రిక్ టన్నుల ఆక్సీజన్ను బళ్లారి నుంచి సరఫరా చేసేలా కర్ణాటక ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని అధికారులు చెప్పారు.రాష్ట్రానికి ఇప్పటివరకూ 8 ఐఎస్ఓ కంటైనర్లు రాగా, మరో రెండు కంటైనర్లు కూడా వస్తున్నాయని వారు వెల్లడించారు.మాస్కులు?ఇంజక్షన్లు: రాష్ట్రంలో ఇప్పుడు అత్యవసరమైన వాటిలో 7,32,542 ఎన్?95 మాస్క్, 7,55,395 పీపీఈ కిట్లు, 44,11,353 సర్జికల్ మాస్క్‌తో పాటు, 23,382 రెమిడిసివిర్ ఇంజక్షన్ల స్టాక్ ఉండగా, ఇంకా 8 లక్షల ఇంజక్షన్లు మైలాన్ నుంచి. మరో 50 వేలు రెడ్డీస్ ల్యాబ్ నుంచి సేకరించేందుకు ఆర్డర్ ప్లేస్ చేయడం జరిగిందని అధికారులు వివరించారు.

# సికింద్రాబాద్ ఆర్మీ ఆసుపత్రికి రఘురామకృష్ణరాజు

### రఘురామకృష్ణరాజు కేసులో సుప్రీంకోర్టు ఉత్తర్వులు

### సికింద్రాబాద్ ఆర్మీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించాలని ఆదేశం



ఢిల్లీ: రఘురామకృష్ణరాజు కేసులో సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. సికింద్రాబాద్ ఆర్మీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించాలని ఆదేశించింది. జ్యుడీషియల్ కస్టడీలో భాగంగానే రఘురామకృష్ణరాజుకు వైద్య పరీక్షలు నిర్వహించాలని పేర్కొంది. జ్యుడీషియల్ అధికారిని నియమించాలని తెలంగాణ హైకోర్టుకు సుప్రీంకోర్టు సూచించింది. జ్యుడీషియల్ అధికారి సమక్షంలో వైద్య పరీక్షలు నిర్వహించాలని కోర్టు తెలిపింది. వైద్య ఖర్చులను మొత్తం రఘురామకృష్ణరాజే భరించాలని పేర్కొంది. వైద్య పరీక్షలను వీడియోతో చిత్రీకరించాలని సూచించింది. సీల్డ్ కవర్‌లో నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదారఘురామకృష్ణరాజు పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. రఘురామకృష్ణరాజును కస్టడీలో కొట్టారన్న ఆరోపణలు అవాస్తవమని సుప్రీంకోర్టుకు సీఐడీ లాయర్ దుష్యంత్ దవే తెలిపారు. సీనియర్ జ్యుడీషియల్ అధికారి సమక్షంలో వైద్య పరీక్షలకు సిద్ధమని పేర్కొన్నారు.

సమీపంలో ఆర్మీ ఆస్పత్రులున్నాయా? అని సుప్రీంకోర్టు ప్రశ్నించగా, 300 కి.మీ. దూరంలో సికింద్రాబాద్ ఆర్మీ ఆస్పత్రి ఉందని, విశాఖలో నేవీ ఆస్పత్రి కూడా 300 కి.మీ దూరంలో ఉందని లాయర్ రావు తెలిపారు. విశాఖలో తుఫాను పరిస్థితులు న్నాయని.. కేంద్రం ఆధీనంలోని మంగళగిరి ఎయిమ్స్ అన్నింటికంటే దగ్గరగా ఉందని లాయర్ దవే వివరించారు. రఘురామకృష్ణరాజుకు ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలకు అభ్యంతరం లేదన్నారు. వాదనలు విన్న కోర్టు విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. వాదనలు శుక్రవారం వింటామని సుప్రీంకోర్టు తెలిపింది.

# ఆరోగ్య శ్రీలో బ్లాక్ ఫంగస్ చికిత్స: ఆళ్ల నాని


విజయవాడ: కోవిడ్ నుంచి కోలుకున్న వారిని బ్లాక్ ఫంగస్ రూపంలో మరో సమస్య వేధిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా దేశ వ్యాప్తంగా ఈ తరహా కేసులు భారీగా పెరుగుతున్నాయి. ఇప్పటికే కోవిడ్ చికిత్సను ఆరోగ్యశ్రీలో చేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. బ్లాక్ ఫంగస్ చికిత్సను ఆరోగ్యశ్రీలో చేర్చాలని సీఎం జగన్ ఆదేశించినట్లు ఏపీ వైద్యారోగ్య శాఖమంత్రి ఆళ్ల నాని తెలిపారు. ఈ



సందర్భంగా ఆళ్ల నాని మాట్లాడుతూ.. “బ్లాక్ ఫంగస్ చికిత్సను ఆరోగ్యశ్రీలో చేర్చాలని సీఎం జగన్ ఆదేశించారు. కోవిడ్‌తో తల్లిదండ్రులు చనిపోతే వారి పిల్లలను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని.. ఆ పిల్లలకు ఆర్థికసహాయంపై కార్యాచరణ రూపొందించాలని అధికారులకు తెలిపారు. ఆస్పత్రుల్లో ఆక్సిజన్ కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో పకడ్బందీగా ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నాంవవ అన్నారు.

# అందుబాటులోకి 2డీజీ ఔషధం..

### విడుదల చేసిన కేంద్రమంత్రులు




న్యూఢిల్లీ : కరోనాపై పోరాడేందుకు భారత రక్షణ సంస్థ డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన 2డీజీ (2-డియాక్సీ డి-గ్లూకోజ్) అందుబాటులోకి వచ్చింది. ఔషధాన్ని సోమవారం ఢిల్లీలో కేంద్ర రక్షణ, ఆరోగ్యశాఖ మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, హర్షవర్ధన్ విడుదల చేశారు. మొదట రక్షణ మంత్రి డ్రగ్‌ను విడుదల చేసి ఆరోగ్యశాఖ మంత్రికి అందజేయగా.. డ్రగ్స్‌ను ఢిల్లీ ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రణదీప్ గులేరియాకు అందజేశారు. పదివేల డోసులను ఢిల్లీలోని పలు ఆసుపత్రులకు పంపిణీ చేయనున్నారు. పొడి రూపంలో రానున్న ఈ ఔషధాన్ని నీటితో కలిపి తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో వైరస్ ఉన్న కణాల్లోకి చేరి, దాని వృద్ధిని అడ్డుకుంటుందని డీఆర్‌డీఓ వివరించింది. కరోనాకు ఇప్పటి వరకు వ్యాక్సిన్లను మాత్రమే ఇస్తున్న సంగతి తెలిసిందే.అయితే.. భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ ఈ పౌడర్‌ను డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరి సహకారంతో అభివృద్ధి చేసింది. 2డీజీ డ్రగ్‌ను కరోనా రోగులకు అత్యవసర వినియోగానికి ఇటీవల డీసీజీఐ అనుమతి ఇచ్చింది. డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ సహకారంతో డీఆర్‌డీఓకు చెందిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ మెడిసిన్ అండ్ అలైడ్ సైన్సెస్ (×చీవీూూ) ఈ డ్రగ్‌ను అభివృద్ధి చేసింది. ఓ మోస్తరు నుంచి తీవ్రమైన కొవిడ్ లక్షణాలున్న వారిలో ఇది సమర్థంగా పనిచేస్తున్నట్లు క్లినికల్ ట్రయల్స్‌లో తేలిందని డీఆర్‌డీఓ పేర్కొంది. కరోనా బాధితులకు ప్రధాన చికిత్స చేస్తూ అదనంగా ఈ డ్రగ్‌ను ఇస్తే వారు వేగంగా కోలుకునే అవకాశం ఉంటుందని వివరించింది.

# ‘పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన గ్రామాలే మన లక్ష్యం



అమరావతి: గ్రామాల్లో స్వచ్ఛతే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ‘జగనన్న స్వచ్ఛ సంకల్పంం కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. ఈ మేరకు ఆయా గ్రామ సర్పంచ్‌లకు శిక్షణా తరగతులు నిర్వహించనున్నారు. సోమవారం ఈ శిక్షణా కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా వైఎస్సార్ కడప, చిత్తూరు జిల్లాల జెడ్పీ సీఇఓ, డీపీఓ, డ్వామా పీడీ, ఎంపీడీఓ, పంచాయతీ ఇఓ, గ్రామ సర్పంచ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.తాడేపల్లి సీపీఆర్ కార్యాలయం నుంచి పీఆర్ అండ్ ఆర్డీ ప్రిన్సిపల్ సెక్రటరీ గోపాలకృష్ణ ద్వివేది, పీఆర్ కమిషనర్ ఎం.గిరిజాశంకర్, స్వచ్ఛాంధ్ర ఎండీ సంపత్‌కుమార్ పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జూలై 8 స్వర్గీయ వైఎస్సార్ జయంతి నాడు ‘జగనన్న స్వచ్ఛసంకల్పంం కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన గ్రామాలే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అందుకు గ్రామ సర్పంచ్‌ల భాగస్వామ్యం కీలకమని ఆయన అన్నారు. కోవిడ్ మన గ్రామ పొలిమేరల్లోకి రాకుండా చూసే బాధ్యత సర్పంచులదేనని, వాళ్ల సారథ్యంలో స్వచ్ఛమైన పల్లెలను సృష్టించుకోవాలని తెలిపారు. ప్రజలు సర్పంచులపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునే సమయం ఇదేనంటూ పేర్కొన్నారు. ప్రజల్లో అవగాహన పెంచి, గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు.

# ఎపిలో కొత్తగా 18,561 కరోనా కేసులు


అమరావతి: ఎపిలో కరోనా విజృంభణ కొనసాగుతోంది. రోజువారీ కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య కాస్త తగ్గింది. ఎపిలో గడిచిన గత 24 గంటల్లో 18,561 పాజిటివ్ కేసులు నమోదు కాగా, 109 మంది మృతిచెందారు. అదే సమయంలో 17,334 మంది కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. దీంతో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 14,54,052కు చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో 2 లక్షల 11వేల యాక్టివ్ కేసులున్నాయి. ఇప్పటి వరకు 9,481 మంది కోవిడ్-19 బారినపడి మరణించినట్టు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు.

# ఆర్టీసీ బస్సుల్లో మొబైల్ ఆక్సిజన్ బెడ్లు

### ఏజెన్సీ ప్రాంతాల్లో సత్వరమే వైద్యం అందించేలా ఏర్పాట్లు

### కోవిడ్ ఆస్పత్రులపై సమీక్షలో మంత్రి పేర్ని నాని

మచిలీపట్నం మే 17 కోవిడ్ మరణాలకు అడ్డుకట్ట వేసేందుకు త్వరలోనే ఆర్టీసీ బస్సుల్లో మొబైల్ ఆక్సిజన్ బెడ్లను అందుబాటులోకి తెస్తామని రాష్ట్ర రవాణా, సమాచార శాఖ మంత్రి పేర్ని నాని చెప్పారు. కోవిడ్ ఆస్పత్రుల్లో సేవలు మరింత మెరుగుపరిచేందుకు ఏం చేయాలన్న దానిపై మచిలీపట్నంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో సత్వరమే వైద్యం అందించేలా ఆర్టీసీ స్లీపర్ ఏసీ బస్సుల్లో పది ఆక్సిజన్ కాన్సెంట్రేట్ మిషన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకోసం గ్రీన్‌కో సంస్థ అధినేత చలమలశెట్టి అనిల్ ముందుకొచ్చినట్టు తెలిపారు.పశ్చిమ గోదావరి జిల్లా పోలవరంలో త్వరలోనే మొబైల్ ఆక్సిజన్ బెడ్స్ అందుబాటులోకొ స్తాయన్నారు. ఇలానే దాతలు మరింత మంది ముందుకు రావాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. కోవిడ్ ఆస్పత్రుల్లో సేవలందించేందుకు వైద్య కోర్సు చేసిన వారు, నర్సింగ్ విద్యార్థులు ముందుకు రావాలని కోరారు. గ్రామీణ



ప్రాంతాల్లోనూ కోవిడ్ కేర్ సెంటర్లను అందుబాటులోకి తీసుకురానున్నట్టు వెల్లడించారు. అనంతరం మంత్రి పేర్ని నాని మచిలీపట్నం లోని లేడీ యాంప్తిల్ కాలేజీ వసతి గృహంలోని కేర్ సెంటర్‌ను సందర్శించి అక్కడ ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్‌ను ఏర్పాటు చేయించారు. సమీక్షలో బందరు ఆర్డీవో ఖాజావలి, డ్వామా పీడీ సూర్యనారాయణ, డీఎస్పీ రమేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.కరోన నుంచి ఎన్టీఆర్ కోలుకోవాలని ఆలయాల్లో పూజలు చేసిన అభిమానులు..ఆలయాల్లో పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టేరు, ఇటీవల కరోన బారిన పడిన సినీ నటుడు యాంగ్ టైగర్ నందమూరి తారక రామారావు (జూనియర్ ఎన్టీఆర్) కరోన నుంచి కోలుకోవాలని అభిమానులు ఆలయాల్లో పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టేరు.

# వైసీపీ ప్రభుత్వం నుండి ఎంపీ రఘురామకృష్ణం రాజుకు ప్రాణహాని

### గవర్నర్ కు లేఖ రాసిన తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు

అమరావతి మే 17 వైసీపీ ప్రభుత్వం నుండి ఎంపీ రఘురామకృష్ణం రాజుకు ప్రాణహాని ఉందని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు గవర్నర్ కు లేఖ రాసారు.లోక్‌సభ ఎంపి రఘురామ కృష్ణరాజును 2021 మే 14 న హైదరాబాద్‌లో అక్రమంగా అరెస్టు చేసి గుంటూరులోని సిఐడి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారని,అదే రోజు అనగా మే14, 2021 న ముసుగు వేసుకున్న ఐదుగురు వ్యక్తులు రాజుపై దారుణంగా కస్టోడియల్ హింసకు పాల్పడ్డారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో రఘురామకృష్ణం రాజును తన ‘వై’ కేటగిరి భద్రత సమక్షంలో గుంటూరు జనరల్ ఆసుపత్రిలో, ఆ తర్వాత రమేష్ హాస్పిటల్ లో మెడికల్ ఎగ్జామినేషన్ చేసి రిపోర్ట్ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.కానీ పోలీసులు రాజును రమేష్ హాస్పిటల్ మెడికల్ ఎగ్జామినేషన్ కు పంపకుండా మీడియా కళ్లు గప్పి దొడ్డిదారిన గుంటూరు సబ్ జైల్ కు తరలించారని,తరలించిన విషయం కనీసం రాజు కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయలేదన్నారు.గతంలో రఘురామకృష్ణం రాజు స్వయంగా పోలీసుల నుండి, వైసీపీ ప్రభుత్వం నుండీ తనకు ప్రాణహాని ఉందని అనేకమార్లు చెప్పారని, ఆయనకున్న ప్రాణహానిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం సైతం ‘వై’ కేటగిరి భద్రతను కల్పించిన విషయాన్ని చంద్ర బాబు గుర్తు చేసారు.రాజు సతీమణి శ్రీమతి రమాదేవి సైతం తన భర్త రాజుకు ప్రాణహాని ఉందని చెబుతున్నారు.ప్రభుత్వ దుశ్చర్యలకు వ్యతిరేకంగా తన గళాన్ని విప్పినందుకు ప్రజలచే ఎన్నుకోబడిన ఒక లోక్‌సభ ఎంపిని అక్రమ కేసుపై అరెస్టు చేసి



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక సాధారణ నేరస్థుడిలా హింసిస్తోందని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని, ఎంపీ రాజు ప్రాణాన్ని కాపాడేందుకు తమరు కల్పించుకోవాలని చంద్ర బాబు కోరారు.

# సంపాదకీయం

మంగళవారం 18 మే 2021

## న్యాయస్థానాల్లో ప్రత్యక్ష ప్రసారాలు మంచా... చెడా

ప్రీం కోర్టు విచారణలను ప్రత్యక్ష ప్రసారం చేసే అంశాలను పరిశీలిస్తున్నామంటూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ చేసిన వ్యాఖ్యలు న్యాయవాద వర్గాల్లో కలకలం సృష్టిస్తున్నాయి. పైకి చూస్తే ఇది ఆదర్శంగానే కనిపించవచ్చు. పారదర్శకంగా, ప్రజలందరూ న్యాయస్థానాల పనితీరును తెలుసుకుంటే తప్పేమిటని అనిపించవచ్చు. కానీ లోతుగా తరచి చూస్తే పర్యవసానాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే న్యాయక్రియాశీలత్వం కారణంగా ప్రభుత్వాలు కొంత ఇబ్బందికరమైన పరిస్తితులను చవి చూస్తున్నాయి. అయితే విస్తృతమైన ప్రజాప్రయోజనాల కోణంలో న్యాయస్థానాల తీర్పులను అందరూ స్వాగతిస్తున్నారు. రాజ్యాంగంలో బాధ్యతలు, అధికారాల విషయంలో స్పష్టత ఉంది. చట్టసభలు, ప్రభుత్వం, న్యాయస్థానాలు ఏవేం చేయాలనే అంశాలను వివరంగానే పొందుపరిచారు. అయితే రాజ్యాంగాన్ని పరిరక్షించే బాధ్యతను, దానికి భాష్యం చెప్పే అధికారాన్ని న్యాయస్థానాలకు అప్పగించారు. అందువల్ల కొన్ని సందర్భాల్లో ప్రభుత్వం కంటే కూడా ఆధిక్యతను న్యాయస్థానాలు కనబరుస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఎదుటి వ్యవస్థల ప్రతిష్ఠకు భంగం కలిగించే రీతిలో న్యాయమూర్తులు వ్యాఖ్యానిస్తున్నారనే విమర్శలూ ఉన్నాయి.రాజ్యాంగ పరిరక్షణ బాధ్యతలో భాగంగా హైకోర్టు, సుప్రీం కోర్టులు ఎప్పటికప్పుడు ప్రభుత్వాల అనుచిత కార్యక్రమాలను నిలదీస్తుంటాయి. వివిధ కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం పరిధిలోకి వస్తే ప్రజా ప్రభుత్వాలు ప్రతి సందర్భంలోనూ బోనులోకి ఎక్కుతున్న భావన కలుగుతుంది. పైపెచ్చు విచారణ సందర్భంగా న్యాయమూర్తులు చేస్తున్న వ్యాఖ్యలు వారికి హీరోయిజం ఆపాదిస్తున్నాయి. అందువల్ల ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులపై సామాజిక మాధ్యమాల్లో విరుచుకుపడేందుకు న్యాయమూర్తుల వ్యాఖ్యలు సాకుగా కనిపిస్తాయి. ఇది వ్యవస్థల పనితీరుకు ప్రతిబంధకంగా మారుతుంది. పైపెచ్చు విచారణల సందర్భంగా న్యాయమూర్తులు చేస్తున్న వ్యాఖ్యలు తీర్పును ప్రతిబింబించాలని లేదు. అందువల్ల తుది తీర్పుతో సంబంధం లేకుండా ముందస్తుగానే ప్రత్యర్థులపై దుష్ప్రచారానికి ప్రత్యక్ష ప్రసారాలు దోహదం చేస్తాయి. తీర్పు ఏం చెప్పారనే దానికంటే విచారణే పెద్ద చర్చకు దారి తీస్తుంది. ప్రజా జీవితంలోని వారికి ఇది నష్టం కలిగిస్తుంది. వ్యవస్థల మధ్య సంఘర్షణకూ దారి తీయవచ్చు. అంతిమంగా తీర్పు ఏమి వచ్చిందనేది ముఖ్యం. విచారణలోని అంశాలను ఇష్టారీతిగా ప్రధాన స్రవంతి మీడియా, సోషల్ మీడియా అనువర్తింపచేసుకునే అవకాశం పెరుగుతుంది. ఇప్పటికే సోషల్ మీడియాను కట్టడి చేయలేని పరిస్తితి.రాజకీయ పార్టీలు న్యాయస్థానాలను ఆసరాగా చేసుకుంటూ పోరాటం చేయడం చాలా కాలంగా చూస్తున్నాం. ప్రభుత్వ, ప్రతిపక్షాలు పరస్పరం కేసులతో ఒకరినొకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో ఈ పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ప్రజాజీవితంలో తేల్చుకోవాల్సిన అంశాలను సైతం న్యాయవివాదం గా మార్చి కొట్టాడుకోవడం తరచూ చూస్తున్నాం. ప్రత్యక్ష ప్రసారాలు మొదలైతే ఈ వేడి మరింతగా పెరుగుతుంది. తాము చేసిన ఆరోపణలు ప్రజల్లోకి వెళితే చాలనుకుంటాయి రాజకీయ పార్టీలు. అంతిమ తీర్పుపై వాటికి పెద్దగా ఆసక్తి ఉండదు. ఇటువంటి సందర్భాల్లో ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా కేసుల సంఖ్య మరింతగా పెరిగిపోతుంది.. ఎలాగూ ప్రత్యక్ష ప్రసారం ఉంటుంది కాబట్టి ఆ మేరకు ప్రత్యర్థికి రాజకీయ నష్టం వాటిల్లితే సంతోషిస్తారు. ఈ తరహా కేసులు పెరిగితే కోర్టులు ప్రజా ప్రయోజనాలను విచారించలేవు. ప్రత్యక్ష ప్రసారం చాలా సున్నితమైన అంశం. తర్వాత న్యాయస్థానమే పునస్సమీక్ష చేసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది. దేశంలోని అన్ని వ్యవస్థలను తమకు అనుకూలంగా వాడుకోవాలని చూసే రాజకీయ పార్టీలు , నాయకులు పెరిగిపోయారు. వారి చేతిలో న్యాయస్థానాల ప్రత్యక్ష ప్రసారం దుర్వినియోగానికి గురవుతుంది.ఉన్నత న్యాయస్థానాలలో జడ్జిలు చాలా వరకూ లో ప్రొఫైల్ లో ఉంటారు. తప్పనిసరి అయితే తప్ప పబ్లిక్ కార్యకలాపాల్లో పాల్గొనరు. రాజకీయ నాయకులతో చేతులు కలిపి ఫంక్షన్లలో కనిపించరు. తాము వ్యక్తిగత గోప్యతను కాపాడుకుంటూ , ఎవరికీ అతి చనువు ఇవ్వకుండా ఉండటానికే ప్రాధాన్యతనిస్తారు. ప్రజలకు న్యాయమూర్తుల పేర్లు తెలుస్తాయే తప్ప వారు ఎలా ఉంటారో తెలియదు. ప్రత్యక్ష ప్రసారాలు మొదలైతే వారి వ్యక్తిగత జీవితానికీ స్వేచ్ఛ లేకుండా పోతుంది. న్యాయమూర్తులను వారు విచారించే కేసులను బట్టి అభిమానించే వారు, ద్వేషించేవారుగా వర్గాలు ఏర్పడే అవకాశం ఉంది. ఇది అత్యంత ప్రమాదకరం. తాము ఇచ్చే తీర్పు ప్రభావం ఎలా ఉండబోతుందోనని ముందుగానే ఆలోచించుకోవాల్సిన వాతావరణం ఏర్పడుతుంది. రాజ్యాంగానికి కట్టుబడి మాత్రమే తీర్పులు ఇవ్వాలి. సమాజంలో ప్రజల కోణం, ప్రభుత్వ కోణం వంటివి న్యాయమూర్తుల దృష్టిలో ప్రధానమైనవి కాకూడదు. న్యాయమూర్తులు ప్రశాంతంగా ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా విచారణలు నిర్వహించాలి. ఒకే కేసుకు సంబంధించి సమాజంలో తీవ్రమైన చర్చ జరుగుతున్నప్పుడు, అందులోనూ అది ప్రత్యక్ష ప్రసారం అవుతుందంటే సహజంగానే ఒత్తిడి పెరిగిపోతుంది. న్యాయమూర్తులు వేరే గ్రహం నుంచి పుట్టుకురారు. వారికి కూడా సహజమైన బలహీనతలు, మానవ సహజమైన కీర్తి కండూతి ఉండక తప్పవు. వీటన్నిటి ప్రభావంతో కేసులోని మెరిట్స్, డీ మెరిట్స్ కంటే అది ప్రజల్లోకి ఎలా వెళుతుందనే అంశానికి ప్రాముఖ్యం పెరిగిపోతుంది. అంతిమ ఫలితం తీర్పు. అది మాత్రమే ఆచరణలోకి వస్తుంది. దానిపైనే దృష్టి పెట్టాలి. పారదర్శకత పేరుతో విచారణ తీరు మొత్తం ప్రజలకు చెప్పాలనుకోవడం అనుచితం. అనవసర ఆదర్శం.

# భగ్గుమంటున్న నెల్లూరు పెద్ద రెడ్లు

నెల్లూరు, మే 17, (న్యూస్ పల్స్)తెలుగు రాజకీయాల్లో రెడ్ల ప్రాబల్యం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. నాలుగైదు దశాబ్దాలుగా రెడ్డి నేతలు అనేక పార్టీల్లో పాతకు పోయారు. గతంలో కాంగ్రెస్‌ను అక్కున చేర్చుకున్న రెడ్లు ఇప్పుడు వైసీపీని తమ సొంత పార్టీగా భావిస్తున్నారు. జగన్‌ను సీఎంను చేసుకునేందుకు నెల్లూరు, సీమ రెడ్లు పదేళ్లుగా ఎంతో కష్టపడిన మాట వాస్తవం. ఎంతో మంది రెడ్డి నేతలు కాంగ్రెస్, టీడీపీ నుంచి బయటకు వచ్చి మరి వైసీపీలో చేరారు. ఏడెనిమిదేళ్ల కష్టానికి ఫలితం దక్కడంతో పాటు జగన్ సీఎం అయ్యారు. వాళ్లంతా రెండు, మూడు సార్లు ఎమ్మెల్యేలు అయ్యారు. అయితే వీరి ఆనందం పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరేడు నెలలకే ఆవిరైపోయింది. ఏదో చేద్దాం.. ఏదో సాధిద్దాం.. ఏదో మంచి పదవి పొందేద్దాం అని ఆశపడ్డ వీరి ఆశలు అడియాసలు అయ్యాయి.పార్టీలో ఎంతో సీనియర్లుగా ఉన్నా..వీరికి ప్రత్యేక గుర్తింపు లేదు. ఇంకా చెప్పాలంటే వీరికంటే జూనియర్లు.. సబ్ జూనియర్లు పదవులు కొట్టేస్తున్నా ఈ రెడ్డి నేతల బాధలు పట్టించుకునే వారే లేరు. అదేమని ప్రశ్నించినా.. నెత్తి నోరు మొత్తుకుని సీనియార్టీ గురించి చెప్పుకున్నా పార్టీ మనదే కాదా ?మనకు అడ్డేముందని చెపుతున్నారే తప్ప రెడ్డి నేతలకు పదవులు లేవు.. పనులు లేవు.. గుర్తింపు లేదు. పైకి మాటగా చెప్పుకోవడానికి.. ఊరడింపుకు మాత్రమే అంతా మనమే అంటున్నారట. ఇక మిగిలిన రెడ్లు వేరు.. నెల్లూరు జిల్లా రెడ్లు వేరు. వీరికి ఏ పార్టీ ఉన్నా పెత్తనం ఉండాలి.ప్రస్తుతం నెల్లూరు ఎంపీతో పాటు రిజర్వ్‌డ్ నియోజకవర్గాలు, మంత్రి అనిల్‌ను వదిలేస్తే అన్ని నియోజకవర్గాల్లోనూ రెడ్డి ఎమ్మెల్యేలే ఉన్నారు. వీరంతా సీనియర్లే. అయితే జిల్లాలో వీరిని కాదని బీసీ వర్గానికి చెందిన మంత్రి అనిల్ పెత్తనం నడుస్తోంది. పైగా జగన్ దగ్గర అనిల్‌కు మంచి మార్కులు ఉన్నాయి. ఎన్నిసార్లు ఈ రెడ్డి నేతలు మొర పెట్టుకున్నా జగన్ మాత్రం అనిల్‌కే భుజం కాస్తూ వచ్చారు. దీంతో వీరంతా రగులుతూ టైం కోసం వెయిట్ చేస్తున్నారు. తాజాగా తిరుపతి ఉప ఎన్నిక బాధ్యతలను జగన్ పెద్దిరెడ్డి, అనిల్‌కు పూర్తిగా అప్పగించేశారు.తిరుపతి పార్లమెంటు పరిధిలోకి జిల్లాలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయి. వీటిల్లో గూడూరు సూళ్లూరుపేట తప్ప.. వెంకటగిరి సర్వేపల్లి జనరల్ నియోజకవర్గాలు. ఈ రెండు ఎస్సీ నియోజకవర్గాల్లోనూ రెడ్డి సామాజిక వర్గం ఆధిపత్యమే కొనసాగుతోంది. ఈ క్రమంలోనే నెల్లూరు రెడ్డి ప్రజా ప్రతినిధులతో పాటు పెద్దారెడ్డి సంఘం నేతలు అందరూ వరుసగా సమావేశాలు నిర్వహిస్తూ తిరుపతి ఉప ఎన్నికల వేళ పార్టీలో సెగలు రేపుతున్నారు. వీరి అసమ్మతి ఉప ఎన్నిక వేళ ఎక్కడ పార్టీ కొంప ముంచుతుందో అని గ్రహించిన అధిష్టానం? ఉప ఎన్నిక తర్వాత నామినేటెడ్ పదవులు ఇస్తామని చెపుతున్నా వారు నమ్మడం లేదట. మరి వీరి అసమ్మతి పార్టీలో ఎలాంటి ప్రకంపనలు రేపుతుందో ? ఫలితాల తర్వాత చూడాలి.

# సోము ఇక మాజీయేనా

రాజమండ్రి, మే 17, (న్యూస్ పల్స్)రాజకీయాల్లో ఎపుడేం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. బద్ధ శత్రువులు శాశ్వత మిత్రులూ ఎవరూ ఉండరని అంటారు. ఇదిలా ఉంటే యాంటీ చంద్రబాబు స్లోగన్ తో ఏపీ బీజేపీ పీఠమెక్కిన సోము వీర్రాజు ఏడాది గా కొనసాగుతున్నారు. అయితే ఆయన నాయకత్వాన ఏపీ బీజేపీలో మెరుపులూ వెలుగులూ ఏమీ లేవు. ఇంకా చెప్పాలంటే పార్టీ కురచ అయిపోయింది. ఉన్న వారే కొద్ది మంది అనుకుంటే వారిలో కూడా మెజారిటీ సైలెంట్ అయిపోయారు. ఇక మిత్రపక్షం జనసేనతో కూడా విభేదాలు వచ్చేశాయి. ఇవన్నీ చూసిన తరువాత సోము వీర్రాజు నాయకత్వం మీద సగటు కాషాయ కార్యకర్తకు కూడా వెగటు పుడుతుంది అంటే తప్పేమీ కాదేమో.కన్నా లక్ష్మీ నారాయణ ఏపీలో టీడీపీతో భుజం కలిపారు. వారు మాటలనే తన నోట పలికించారు. ఆ టైమ్ లో బీజేపీ టీడీపీ రెండు పార్టీలు అన్న భావన కూడా ఎవరికీ కలగనంతగా కన్నా కథ నడిపించారు అంటారు. మొత్తానికి బీజేపీలో ఆయన్ని తప్పించి సోము వీర్రాజుకు బాధ్యతలు అప్పగించారు. అసలైన ఆరెస్సెస్ కార్యకర్త నెత్తికెత్తుకున్న పార్టీ ఎంతలా ఎత్తిగిల్లాలి. కానీ బీజేపీ నానాటికీ ఏపీలో దిగనారిపోతోంది. పైగా ఒకే సమయంలో అటు టీడీపీ, ఇటు వైసీపీలతో పోరాడే శక్తియుక్తులు సోము వీర్రాజుకు లేవు అంటున్నారు. అందువల్ల ఆయన కూడా టీడీపీ రూటు లోకే వస్తున్నారా అన్న చర్చ అయితే గట్టిగా పార్టీలో ఉంది.సోము వీర్రాజు బీజేపీ ప్రెసిడెంట్ కాకముందూ అయిన కొత్తల్లో కూడా కేంద్రానికి బీజేపీకి ఏపీ రాజధాని విషయంలో ఎటువంటి సంబంధం లేదు అని గట్టిగా చెప్పుకొచ్చేవారు. రాజధాని ఎక్కడైనా పెట్టుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అంటూ అవుట్ రేటెడ్ గా వైసీపీ విధానాలను సపోర్ట్ చేసేవారు. అయితే తరువాత రోజుల్లో ఆయన మెల్లగా అమరావతి రాజధాని కాదని మేమెప్పుడూ అనలేదే అంటూ మధ్యస్థ రాగాలు ఆలపించారు. ఇపుడు చివరిగా ఆయన బాబు కు కోరస్ అయిపోయారు. జై అమరావతి అని గట్టిగానే మాట్లాడుతున్నారు. అమరావతినే రాజధానిగా ఉంచాలన్నది మొదటి నుంచి మా విధానం అని కూడా చెబుతున్నారు.ఎవరు కాదన్నా కూడా ఏపీ బీజేపీలో బలమైన కమ్మ సమాజికవర్గం పెత్తనం గట్టిగానే ఉంది. సోము వీర్రాజు వారితో ఢీ కొట్టినా ఉపయోగం లేకుండా పోతోంది. ఆ వర్గం సైలెంట్ గా ఉన్నా తెర వెనక చేయాల్సింది చేస్తున్నారు అంటున్నారు. ఇక సోము వీర్రాజు ని మాజీ ప్రెసిడెంట్ చేసే పని కూడా బీజేపీలో జోరుగా సాగుతోంది అన్నది టాక్. మరి ఈ సమయంలో సోము బాబు వైపునకు వస్తారా అన్నదే చర్చ. టీడీపీకి కావాల్సింది తమకు అనుకూలురైన వారు కాషాయ జెండా పట్టడం. సోము వీర్రాజు టీడీపీనే ప్రథమ శత్రువుగా నిన్నటి దాకా చెప్పుకొచ్చారు. ఇపుడు మాత్రం ఆయన టీడీపీని తిట్టడం తగ్గించేశారు. వైసీపీ మీద కత్తులు దూస్తున్నారు. మరి ఇదేమైనా సోము వీర్రాజు కొత్త వ్యూహమా అన్నదే కాషాయం పార్టీలో చర్చ. ఒకవేళ సోము వీర్రాజు ప్రో టీడీపీ అన్నా కూడా బీజేపీ హై కమాండ్ ఆయన్ని కొనసాగిస్తుందా అన్నది కూడా మరో ప్రశ్న. అయితే బీజేపీకి ఏపీలో ఎదగాలనుకుంటే టీడీపీ సాయం కావాలి అనుకుంటే మాత్రం బాబుకు తాళం కొట్టే వారే ప్రెసిడెంట్లుగా ఉండాలి. బహుశా పై వారి మనసులోని మాటను తెలుసుకునే సోము వీర్రాజు ఇలా చేస్తున్నారా అన్నది డౌట్.

# రచ్చ బండ... గుది బండ

విజయవాడ, మే 17, (న్యూస్ పల్స్)నరసాపురం పార్లమెంటు సభ్యుడు రఘురామకృష్ణంరాజు తనంతట తానే కష్టాలు కొని తెచ్చుకున్నారు. ఒక ఎంపీ ఎలా వ్యవహరించకూడదో ఆయన గత కొన్నాళ్లుగా అలా వ్యవహరించారు. వైసీపీలో ఉన్న 22 మంది పార్లమెంటుసభ్యుల్లో రఘురామకృష్ణంరాజు ఒకరు. ఆయనకంటూ పార్టీలో ప్రత్యేకత ఏమీ లేదు. కానీ రఘురామకృష్ణంరాజు మాత్రం తొలి నుంచి తనకు ప్రయారిటీ కావాలని ఆశించారు. అదే ఆయనకు ఇబ్బందిగా మారింది.సమావేశాల్లో జగన్ ను చిన్న వయసువాడిగా చూడటం, ఏక వచనంతో సంభోదించడం వంటివి రఘురామకృష్ణంరాజుకు చేటు తెచ్చాయంటున్నారు. ఇదే జగన్ కు, ఆయనకు మధ్య గ్యాప్ పెంచింది. ఇక వరసగా వైసీపీ అధినాయకత్వం ఆదేశాలకు విరుద్ధంగా బీజేపీ పెద్దలను కలవడం కూడా రఘురామకృష్ణంరాజుకు ఇబ్బందికరంగా మారింది. అప్పటి నుంచే వైసీపీ ఆయనను కొంత దూరం పెడుతున్నట్లు అనిపించింది.అప్పటికీ రఘురామకృష్ణంరాజు గమనించలేదు. తనను తాను పెద్ద నాయకుడిగా ఫీలయిపోయారు. ఫలితంగా ఆయనపై అనర్హత వేటు వేయాలని వైసీపీ నేతలు స్పీకర్ కు పిటీషన్ వేశారు. ఇక అప్పటి నుంచి రచ్చ బండ పేరుతో రఘురామకృష్ణంరాజు రోజూ యాగీ యాగీ చేస్తున్నారు. తొలినాళ్లలో జగన్ కు కొంత అనుకూలంగా ఉన్నప్పటికీ రానురాను పార్టీ అధినేతపైనే విమర్శలు ప్రారంభించారు. పార్టీ పేరుపైన కూడా ఆయన ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. కొద్దిరోజులుగా రఘురామకృష్ణంరాజు వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు. జగన్ తో పాటు ఆయన సామాజికవర్గంపైన కూడా దాడిని మొదలుపెట్టారు. దీనికి తోడు జగన్ బెయిల్ ను రద్దు చేయాలని సీబీఐ కోర్టులో పిటీషన్ వేశారు. ఇదంతా ముఖ్యమంత్రి జగన్ కు ఆగ్రహం తెప్పించకుండా ఎలా ఉంటుందన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది. ఎంపీగా, క్షత్రియ సామాజికవర్గానికి చెందిన వాడినని మర్చిపోయి రఘురామకృష్ణంరాజు దిగజారి వ్యవహరించారు. ఇందులో ఎలాంటి సందేహం లేదు. ఆయన రచ్చబండ కబుర్లు విన్నవారికి ఎవరికైనా ఆయన అరెస్ట్ పెద్దగా ఆశ్చర్యం కలిగించదు.జగన్ కు ఇబ్బందులేనానరసాపురం ఎంపీ రఘురామ కృష్ణంరాజు అరెస్ట్ జగన్ కు ఇబ్బందికరంగా మారనుందన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. రఘురామ కృష్ణంరాజు అరెస్ట్ తో జగన్ తాత్కాలికంగా ఆనందం పొందవచ్చేమో కాని రానున్న కాలంలో న్యాయస్థానాల పరంగా ఇబ్బందులు ఎదురవుతా యంటున్నారు. రఘురామ కృష్ణంరాజు ను అరెస్ట్ చేయించి జగన్ తనంతట తానే ఇబ్బందులు కొని తెచ్చుకున్నారన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. రఘురామ కృష్ణంరాజు జగన్ బెయిల్ ను రద్దు చేయా?లని కోరుతూ పిటీషన్ వేశారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉండటంతో సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని రఘురామ కృష్ణంరాజు తన బెయిల్ పిటీషన్ లో పేర్కొన్నారు. అయితే తన బెయిల్ ను రద్దు చేయాలని పిటీషన్ వేసిన రఘురామ కృష్ణంరాజు అరెస్ట్ చేయడంతో న్యాయపరంగా సీబీఐ కోర్టులో జగన్ కు చిక్కులు తప్పవని న్యాయనిపుణులు సూచిస్తున్నారు.రఘురామ కృష్ణంరాజు అరెస్ట్ తాత్కాలికమే. ఆయన బెయిల్ పై బయటకు వచ్చే అవకాశం ఉంది. ఆయనకు ప్రత్యేకంగా పోయేదేమీ లేదు. బయటకు వచ్చిన తర్వాత రఘురామ కృష్ణంరాజు మరింత రెచ్చిపోయే అవకాశముంది. ఇక రోజు వైసీపీ నేతలు ఆయనకు కౌంటర్లు ఇవ్వాల్సి ఉంది. కానీ జగన్ కు మాత్రం అలా కాదు. తాను బెయిల్ ను రద్దు చేయాలని పిటీషన్ వేసినందునే తనపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేశారని రేపు సీబీఐ కోర్టులో రఘురామ కృష్ణంరాజు వాదించే అవకాశము ంది.సాక్షులను, తన ప్రత్యర్థులను జగన్ ప్రభావితం చేయడం, బెదిరించడం వంటి వాటికి రఘురామ కృష్ణంరాజు అరెస్ట్ ఉదాహరణ అంటూ ఆయన న్యాయవాదులు వాదించవచ్చు. ఇది న్యాయపరంగా జగన్ కు ఇబ్బందులేనం టున్నారు. బెయిల్ పిటీషన్ రద్దు చేసిన వారిపైనే కేసులు నమోదు చేస్తే ఇక సాక్షులను జగన్ ఎందుకు ప్రభావం చేయరన్న ప్రశ్న సహజంగానే తలెత్తుంది. అందుకే న్యాయనిపుణులు మాత్రం రఘురామ కృష్ణంరాజు అరెస్ట్ ఆయన కన్నా జగన్ కు ఇబ్బందులు తెచ్చి పెడతాయంటున్నారు.

## విద్యార్థులందరికీ వ్యాక్సినేషన్ వేసిన తర్వాతనే పరీక్షలు నిర్వహించాలి

విశాఖపట్నం విశాఖ టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు ఎస్ . రతన్ కాంత్ మాట్లాడుతూ 10 తరగతి ఇంటర్ మీడియట్ విద్యార్థులకు పరీక్షలను విద్యార్థులందరికీ వ్యాక్సినేషన్ వేసిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలని అన్నారు. నారా లోకేష్ టెన్త్ ఇంటర్ పరీక్షలు రద్దు చేయాలని ముఖ్యమంత్రికి లేఖ రాస్తే పరీక్షలు నిర్వహిస్తామని చెప్పడం మూర్ఖత్వం కాకపోతే మరేమిటి అని అన్నారు.మన రాష్ట్రంలో ఇప్పటివరకు పది లక్షల కరోనా కేసులు ఉన్నాయి. అలాగే 7500 కరోనా వైరస్ బారిన పడి మృతి చెందారు. రోజుకు 20000 కేసులు నమోదవుతున్నాయి కరోనా కేసులు పెరుగుదలలో మన రాష్ట్రం ఐదో స్థానంలో ఉంది అన్నారు ఆసుపత్రిలో బెడ్లు ఆక్సిజన్ మందులు దొరకడం కాదు కనీసం శ్మశానవాటికలో దహనసంస్కారాలకు ఖాళీ లేని పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఉండటం సిగ్గు చేటు అన్నారు మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేయడానికి భయపడే మీరూ నేడు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడానికి సన్నాహాలు చేయడం అనేది సిగ్గుమాలిన చర్య అని పేర్కొన్నారు. కోవిడ్ 19 సెకండ్ వేవ్ లో చిన్నారులు విద్యార్థులు ఎక్కువగా ఉన్నారు ఫస్ట్ వేవ్ లో 11 శాతం కేసులు నమోదు అయితే ప్రస్తుతం 20 నుంచి 40 శాతం కేసులు పెరిగాయి అన్నారు టెన్త్, ఇంటర్ పరీక్షలు ఆలస్యమైతే ఏమౌతుంది వ్యాక్సినేషన్ ఇచ్చిన తర్వాతే నిర్వహించాలని తల్లిదండ్రులు చెబుతున్నారు. ప్రభుత్వం పరీక్షల నిర్వహణపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అభిప్రాయం ఎందుకు తీసుకోలేదు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారుతెలుగుదేశం పార్టీ లక్షలాది మంది ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల తరపున న్యాయపోరాటం చేస్తోంది అన్నారు . రాష్ట్రంలో గత రెండు రోజులుగా 29 మంది విద్యార్థులు కరోనాతో చనిపోయారు. ఇప్పటికే దాదాపు 150 మంది ఉపాధ్యాయులు చనిపోయారు. అయినా కూడా ఈ ప్రభుత్వానికి చలనం లేకపోవడం సిగ్గుచేటు అన్నారు.ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పది మరియు ఇంటర్ పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## వసంతకు సామాజిక ఒత్తిడి

విజచవాడ, మే 17, (న్యూస్ పల్స్)నోడు సైలెంట్ అయ్యాడే.. ఎక్కడా నోరెత్తడం లేదుగా!" ఇదీ .. ఇప్పుడు వైసీపీ ఎమ్మెల్యేల మధ్య సాగుతున్న చిన్న గుసగుస. ఇంతకీ ఎవరు..? ఎందుకు మౌనంగా ఉన్నాడు? అనేది నిజంగానే చర్చనీయాంశంగా ఉన్నాయి. విషయంలోకి వెళ్తే.. రాజకీయాల్లో సామాజిక వర్గాలకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. గత ఎన్నికల్లో సామాజిక వర్గాల ప్రభావం వల్లే ఓటు బ్యాంకు చాలా మటుకు చీలిపోయిందనే విశ్లేషణలు ఉన్నాయి. దీంతో వచ్చే ఎన్నికల్లో తమ ఓటు బ్యాంకును.. తమ సామాజిక వర్గాలను కాపాడుకునేందుకు నాయకులు ప్రయత్నిస్తున్నారు.ఇక, ఈ క్రమంలోనే సామాజిక వర్గాలు ఆగ్రహం చెందుతాయని గమనించిన విషయాల జోలికి ఎమ్మెల్యేలు ఎవరూ కూడా దృష్టి పెట్టడం లేదు. ఇలాంటి ఘటనే కృష్ణాజిల్లా మైలవరం ఎమ్మెల్యే కూడా చేస్తున్నారు. ఇక్కడ నుంచి ఓడిపోయిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుపై సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఏకంగా ఆయన జగన్ విషయంలో తప్పు చేశారని, మార్ఫింగ్ వీడియోలను ప్రదర్శించి జగన్ ఇమేజ్‌కు డ్యామేజీ కలిగించే ప్రయత్నం చేశారని అభియోగం మోపారు. దీంతో కోర్టును ఆశ్రయించిన ఉమా .. కొంతమేరకు అరెస్టు చేయకుండా రిలీఫ్ సాధించారు.అయితే.. ఏకంగా సీఎం జగన్‌ను బద్నాం చేసేందుకు ప్రయత్నించినప్పటికీ మాజీ మంత్రి దేవినేనిపై ఇక్కడ నుంచి గెలిచిన వైసీపీ నాయకుడు వసంత కృష్ణ ప్రసాద్ పన్నెత్తు మాట అనలేదు. కనీసం ఒక్క విమర్శ కూడా చేయలేదు. అయితే.. ఇదే విషయంపై అధిష్టానం కూడా సీరియస్ అయినప్పటికీ.. ఆయన మాత్రం మౌనం పాటించారు. దీనికి కారణంఏంటి? అనే విషయంపై వైసీపీ ఎమ్మెల్యేల మధ్య చర్చ నడిచింది. గత ఎన్నికల్లో కమ్మ సామాజిక వర్గం వసంతవైపు నడిచింది. ఇది దేవినేనిని తీవ్ర విఘాతం కలిగించింది. దీంతో ఇప్పుడు కమ్మ వర్గాన్ని తిరిగి తనవైపు తిప్పుకొనే ప్రయత్నం చేస్తున్నారు.ఈ సమయంలో తాను మళ్లీ కమ్మ వర్గానికి చెందిన దేవినేనిపై విమర్శలు చేసి..ఆయనపై కామెంట్లు చేస్తే.. ఈ వర్గానికి కోపం వస్తుందని భావించిన వసంత కృష్ణప్రసాద్.. తనకు ఈ విషయం తెలియనట్టే ఉన్నారు. కానీ.. పార్టీలో ఒక కట్టుబాటు ఉంది. నాయకులను విమర్శిస్తే.. పట్టించుకున్నా, పట్టించుకోకపోయి?. ముఖ్యమంత్రి జగన్ ను ఎవరు విమర్శించినా.. వైసీపీ నాయకులు ఎట్టి పరిస్థితిలోనూ ఊరుకోరు. మరి అలాంటిది వసంత కృష్ణ ప్రసాద్ ఎందుకు మౌనంగా ఉన్నారు? అనేది వైసీపీ నేతల మధ్య సాగుతున్న చర్చ. ఆయన తన వర్గాన్ని దూరం చేసుకోవడం ఇష్టంలేక.. దేవినేని వర్గంలో ఉన్న కమ్మ సామాజిక వర్గం ఆగ్రహానికి గురికాకుండా చూసుకునేందుకు మాత్రమే ఇలా చేస్తున్నారనే వాదన వినిపిస్తోంది. మరి అధిష్టానం వసంత కృష్ణ ప్రసాద్ ను ఎలా అర్థం చేసుకుంటుందో చూడాలి

## జాతరలా నర్సాపురం మార్కెట్లు

నర్సాపురం ఉదయం ఆరు గంటల నుండి పన్నెండు గంటల వరకు పశ్చిమ గోదావరి జిల్లా నరసా పురం మార్కెట్ జాతరను తలపిస్తు న్నాయి. మార్కెట్లో ఒకరినొకరు రాసుకుంటూ తోసుకుంటూ ఎగబడి కొంటున్నారు. కరోనా మహమ్మారి మూలంగా ప్రజలు పిట్టలు రాలినట్టు రాలిపోతున్న ప్రజల్లో మార్పు రావడం లేదు. ప్రజలు పని ఉన్నా లేకపోయినా ఏదో వంకతో రోడ్డు పైకి రావడం ఇక్కడ కరోనా అంటించుకుని ఇంటికి పోయి అందరికీ తీరిగ్గా అంటిస్తున్నారు. రోజంతా ఇంట్లో కూర్చోలేని ప్రజలకు ఏమి చేయాలో తెలియని పరిస్థితుల్లో పోలీసులు ఉన్నారు.

## వేట కొడవళ్ల దాడిలో ఒకరు మృతి..మరొకరికి తీవ్రగాయాలు

అనంతపురం జిల్లా లోని ముదిగుబ్బ మండలం అడవి బ్రాహ్మణపల్లి తాండా సమీపంలోని యోగి వేమన జలాశయం వద్ద ఇద్దరు వ్యక్తులపై గుర్తు తెలియని వ్యక్తులు వేట కొడవళ్లతో దాడి చేసిన ఘటన ఇది. ఈ దాడిలో ఒకరు అక్కడికి అక్కడే మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా వెంది. ఘటనాస్థలికి వచ్చిన పోలీసులు గాయాపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. విచారణ చేపట్టారు. ఫాక్షన్ లేదా ఆస్థి తగాదాలు దాడికి కారణామని పోలీసులు అనుమానిస్తున్నారు.

## కరోనా రోగులకు లక్కీ డిప్

విజయవాడ కృష్ణా జిల్లా గూడవల్లి కోవిడ్ కేర్ లో వైద్య సేవలు పొందుతున్న వారి యోగక్షేమాలని జిల్లా కలెక్టర్ ఏ ఎండి ఇంతియాజ్ తెలుసుకున్నారు. సోమవారం గూడవల్లి సిసిసి కేంద్రాన్ని సందర్శించి ఈ వారంలో డిశ్చార్జ్ ఐన 70 మంది జాబితాతో లక్కీడీప్ నిర్వహించారు. కె. సూర్యనారాయణ తొలి బహుమతి గా రూ.15 వేలు, కె. వెంకట నర్సమ్మ రెండవ బహుమతి రూ.10 వేలు, టి.సురేంద్ర మూడవ బహుమతి రూ.5 వేలు గెలుపొందారు. కలెక్టర్ సమక్షంలో తొలిసారిగా కోవిడ్ కేర్ సెంటర్స్ లో వైద్య సేవలు పొంది, కోవిడ్ ను జయించి న వారి పేర్ల ను లక్కీ డీప్ ద్వారా కోవిడ్ వైద్య సేవలు అందించే వారి చేతుల మీదుగా ఎంపిక చేశారు. సిసిసి లలో కోవిడ్ పోసిటివ్ గల వారు చేరి, వైద్య సేవలు పొందవచ్చు అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చెయ్యాలని కోరారు. ఈ కేంద్రాల్లో వైద్య సేవలు, పౌష్టికాహారం, వసతి సౌకర్యాలు కల్పించడం పట్ల చికిత్స పొందుతున్న వారు చప్పట్లతో కలెక్టర్ కు కృతజ్ఞత వ్యక్తం చేశారు

## కరోనా బారిన పడి ఆర్మీ జవాను మృతి

పాయకరావుపేట దేశ వ్యాప్తంగా కరోనా వైరస్ విజృంభణ కొనసాగుతూనే ఉంది. రోజు రోజుకీ కోవిడ్ పాజిటివ్ కేసుల సంఖ్య కూడా పెరుగుతూనే ఉన్నాయి. పాజిటివ్ కేసుల విషయంలో ప్రపంచ వ్యాప్తంగా మూడో స్థానానికి చేరుకుంది భారత్. కాగా ఇది వరకే భారత ఆర్మీలో కూడా పలువురు జవాన్లు ఈ వైరస్ బారిన పడ్డారు. అయితే తాజాగా విశాఖ జిల్లా,ఎస్.రాయవరం మండలం ధర్మవరం – అగ్రహారానికి చెందిన ఆర్మీ జవాన్ సియ్యాదుల శివనాయుడు కోవిడ్తో మృతి చెందాడు.రాజస్థాన్ రాష్ట్రంలో,నసీరాబాద్ నందు విధి నిర్వహణలో భాగంగా విధులు నిర్వహిస్తున్న సమయంలో కరోనా సోకి,మూడు రోజులుగా మిలిటరీ హాస్పిటల్లో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు.శివనాయుడుకి భార్య,ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.కరోనా రక్కసి బంధాల్ని చిదిమేస్తోందని,అనేక కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగుల్చుతోందని అన్నారు అచ్యుత్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ అధినేత సియ్యాదుల అచ్యుత్. ఆర్మీలో పనిచేస్తున్న శివనాయుడు కరోనాతో మృతిచెందడం తమకు తీరని లోటని అన్నారు.కరోనా సెకండ్ వేవ్ దేశంలో ఎన్నో ప్రాణాలు బలిగొందని,ఎంతో మందని అనాథలను చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్మీ జవానులకు తక్షణ మెరుగైన చికిత్స అందించాలని అచ్యుత్ కోరారు.

# టీడీపీలో షష్టిపూర్తి బ్యాచ్ కు రామ్..రామ్..

గుంటూరు, మే 17, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీని సమూలంగా ప్రక్షాళన చేయాలని చంద్రబాబు కీలకమైన నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. దానికి కారణం ఏపీ టీడీపీ ప్రెసిడెంట్ అచ్చెన్నాయుడు తాజాగా చేసిన వీడియో కామెంట్స్ అని తెలుస్తోంది. అచ్చెన్నాయుడు తిరుపతి హ్పటలో లోకేష్ మీద చేసిన కామెంట్స్ టీడీపీలో అగ్గి పుట్టించాయి. ఒక విధంగా అది అచ్చెన్నాయుడు గొంతు మాత్రమే కాదు పార్టీలో మొత్తం సీనియర్ల భావన అలా ఉంది అంటున్నారు. దాంతో చంద్రబాబు తొందరలోనే కఠిన చర్యల దిశగా సాగుతారని అంటున్నారు. టీడీపీలో ఎన్నడూ చూడని సంచలన నిర్ణయాలు కూడా ఉంటాయని చెబుతున్నారు.పార్టీలో ఎన్టీయార్ టైమ్ లో చేరి ఇప్పటికీ సీటు వదలకుండా రాజకీయాల్లో కొనసాగుతున్న సీనియర్లే లోకేష్ ని పక్కా జూనియర్ గా చూస్తున్నారు అన్నది టీడీపీ అధినాయకత్వం భావన. వారు పూర్తిగా అవుట్ డేటెడ్ అయిపోయినా పార్టీలో ఉంటూ పెద్ద మర్యాదను కోరుకుంటున్నారని కూడా విమర్శలు ఉన్నాయి. సీనియర్లకు లోకేష్ ఎపుడూ కళ్ల ముందు చిన్న వాడిగానే కనిపిస్తాడు అన్న మాట కూడా ఉంది. దాంతో ఆయన ఇపుడు పార్టీని లీడ్ చేస్తున్నా కూడా వారు అసలు ఖాతరు చేయడంలేదని కూడా అంటున్నారు. ఈ నేపథ్యంలో ఏకంగా సీనియర్లనే పార్టీకి దూరంగా పెడితే మొత్తం వ్యవహారం కొలిక్కి వస్తుంది అన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నారని అంటున్నారు.జాతీయ స్థాయిలో కాంగ్రెస్ ఎదుర్కొంటున్న సమస్యనే టీడీపీ కూడా ఇపుడు ఎదుర్కొంటోంది. రాహుల్ గాంధీ వృద్ధ నాయకులను వద్దు అనుకుంటున్నారు. కానీ వారు సోనియా గాంధీ చుట్టూ చేరి పార్టీని తమకు తోచిన విధంగా మూస పద్ధతిలో నడపాలని అనుకుంటున్నారు. దాంతో పాటు రాహుల్ గాంధీని ఏ పనీ చేయనీయకుండా సీనియర్లు అడ్డుపుల్లలు వేస్తున్నారు అని కూడా చెబుతారు. ఈ నేపథ్యంలో యంగ్ బ్లడ్ తో పార్టీని నింపాలని చాలా కాలంగా రాహుల్ ప్రయత్నం చేస్తున్న సంగతి విధితమే. ఇపుడు అదే తీరున కొత్త వారిని యువతరాన్ని పార్టీలో కీలకమైన స్థానాలలో పెడితే ఆటోమెటిక్ గా లోకేష్ కి పూర్తి ఆధిపత్యం వస్తుంది అని చంద్రబాబు ఆలోచన చేస్తున్నారు అంటున్నారు.ఇక్కడ జగన్ ఫార్ములాను కూడా చంద్రబాబు అనుసరిస్తారు అంటున్నారు. ఊరూ పేరు లేని వారిని, కొత్త వారినీ తెచ్చి కీలకమైన పదవులు ఇస్తే వారు విధేయతతో పాటు పట్టుదలతో కసితో పనిచేస్తారని, పార్టీ పటిష్టం కావడానికి అది బాగా ఉపయోగపడుతుంది అని కూడా లెక్కలు వేస్తున్నారుట. తిరుపతి ఉప ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుని చంద్రబాబు టోటల్ టీడీపీలో కొత్త నెత్తురు ఎక్కించే ప్రయత్నం చేస్తారని టాక్. మొత్తానికి అచ్చెన్న నోరు జారిన ఫలితంగా టీడీపీకి షష్టి పూర్తి బ్యాచ్ తమ్ముళ్ళు పూర్తిగా తిలోదకాలు ఇవ్వాల్సి ఉంటుందని పసుపు పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి.లోకేష్ కు వైస్ ప్రెసిడెంట్‌మరో వైపు టీడీపీకి రెండు ఘటనలు మరింత వేదన కలిగిస్తున్నాయని అంటున్నారు పరిశీలకులు. ఎక్కడికక్కడ కేడర్ కోల్పోవడం పెద్ద సమస్య అయితే.. ఉన్న సీనియర్లు.. అంటే.. దాదాపు 30 ఏళ్లుగా పార్టీలో ఉన్నవారు.. గతంలో చక్రాలు తిప్పిన వారు ఇప్పుడు తమ దారి తాము చూసుకునేందుకు రెడీ అవుతుండడం మరో పెద్ద వివాదంగా మారింది. "మా స్థాయి వేరు. మేం చేసే రాజకీయాలు వేరు" అని వారు నర్మగర్భంగా చెప్పుకొస్తున్నారు. అంటే.. టీడీపీలో త్వరలోనే కీలక పరిణామాలు చోటు చేసుకుంటాయని, పార్టీ ఉపాధ్యక్ష పదవికి లోకేష్‌ను నామినేట్ చేసేందుకు.. చంద్రబాబు పావులు కదుపుతున్నారని.. తెలుస్తున్న తరుణంలో సీనియర్లు తిరుగుబాటు బావుటా ఎగరేసేందుకు రెడీ అవుతున్నారని తెలుస్తోంది.ఈ విషయం ఆనోటా.. ఈనోటా.. చంద్రబాబుకు చేరిపోయింది. ఆయన కూడా క్షేత్రస్థాయిలో పరిస్థితిని గమనించారు. పలు నివేదికలు తెప్పించుకున్నారు. ఇప్పుడున్న సీనియర్లలో చాలా మంది అసంతృప్తితో ఉన్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కొందరికి మాత్రమే ప్రాధాన్యం ఇచ్చారనే వారు.. కొందరు మాత్రమే చంద్రబాబు వెంట ఉన్నారనేవారు.. ఇలా అనేక రూపాల్లో తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. అయితే.. చంద్రబాబు నాయకత్వాన్ని మాత్రమే వీరు కోరుకుంటున్నారు. ఇలాంటి సమయంలోప్రత్యేకంగా జాతీయ ఉపాధ్యక్ష కొలువు (ఇప్పటి వరకు లేదు) సృష్టించి.. తన బాధ్యతల్లో కొన్నింటిని లోకేష్‌కు అప్పగించేలా చంద్రబాబు అడుగులు వేస్తున్నది మాత్రం వాస్తవం.దీనికిగాను వచ్చే నెలలో నిర్వహించే.. మహానాడును వేదికగా చేసుకున్నారని కూడా అంటున్నారు. అంటే.. ఇప్పటి వరకు నెంబర్ 2 లేదా 3గా ఉన్న లోకేష్‌కు అప్పుడు మెజారిటీ బాధ్యతలు, అధికారాలు కూడా దక్కుతాయి. దీనిని సీనియర్లు వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలో నే తమ దారి తాము చూసుకుంటామని.. కుదిరితే.. కాంగ్రెస్ లేదంటే.. బీజేపీ ఎలానూ ఉందని.. వారు అనేస్తున్నారు. ఎక్కువ మంది చూపు బీజేపీవైపు ఉన్నట్టు తెలుస్తోంది.అయితే.. సీనియర్లే ఇప్పటి వరకు పార్టీకి అండగా ఉన్నారని భావిస్తున్న చంద్రబాబు వీరిని పార్టీ మారకుండా.. పార్టీలోనే కొనసాగించేలా.. అదే సమయంలో తన కుమారుడి విషయంలో తీసుకున్న నిర్ణయాన్ని కూడా అమలు చేసుకునేలా బుజ్జగించాలని బాబు భావిస్తున్నట్టు తెలుస్తోంది. మరి మహానాడు విషయానికి వచ్చే సరికి ఏం చేస్తారో చూడాలి.

## యువత..మహిళలే లక్ష్యంగా 2024

ఏలూరు, మే 17, (న్యూస్ పల్స్)చ్చే ఎన్నికల నాటికి వైసీపీ ఏ నినాదంతో ముందుకు వెళ్తుంది ? గత ఎన్నికల మాదిరిగా చెప్పుకొనేందుకు చంద్రబాబు అధికారంలో లేరు. సో.. ఐదేళ్లు తామే అధికారంలో ఉన్నారు. అదీకాక.. గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్టు..ప్రత్యేక హోదా.. పోలవరం.. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వంటివి చెప్పే అవకాశం కూడా లేదు. అంతేకాదు.. కేంద్రం మెడలు వంచుతాం.. అనే మాట కూడా వినిపించదు. ఇక, చంద్రబాబుకు ఓటేయొద్దు అని నొక్కి వక్కాణించడానికి ఆయన ఎలాగూ ప్రతిపక్షంలోనే ఉన్నారు. ఇక తాము అధికారంలో ఉన్నాం? సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.. కదా.. ఓటేయ్యండి.. అంటే.. మీ సొమ్ము ఇచ్చారా? అని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. గత ఎన్నికల్లో జగన్ క్యాస్ట్ ఈక్వేషన్ల నుంచి అనేకానేక కారణాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి ఘనవిజయం సాధించారు.ఇక ఇప్పుడు పైన చెప్పుకున్న కారణాలను పరిగణనలోకి తీసుకుంటే.. వచ్చే ఎన్నికల నాటికి కొత్త వ్యూహాలు వైసీపీకి అత్యంత అవసరం. ఈ క్రమంలో ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించిన వైసీపీ అధినేత, సీఎం జగన్.. రెండు ప్రధాన అస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఈ రెండు అస్త్రాలను వచ్చే ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేసుకుని ఆయన ఎన్నికల సమరంలోకి దిగుతారని అంటున్నారు. అవే.. ఒకటి మహిళలు, రెండు యువత. ప్రస్తుతం ఏ పథకం ప్రారంభించినా.. ఎక్కడ ఏపదవులు ఇవ్వాల్సి వచ్చినా.. తన చేతిలో ఉన్నంత వరకు మహిళలకు ఇచ్చేస్తున్నారు.అదే సమయంలో డ్వాక్రా, స్వయంసహాయక బృందాల్లోని మహిళలకు కూడా ఇబ్బడి ముబ్బడిగా జగన్ రుణాలు ఇస్తున్నారు. ఇక, ఇతర పథకాలు? కార్పొరేషన్లలోనూ మహిళలకు 50 శాతం పదవులు ఇస్తున్నారు. ఇది తనకు ఎన్నికల్లో ప్రయోజనం చేకూర్చుతుందని.. ఇతర వాదనలు పక్కకు పోతాయని అనుకుంటున్నట్టు తెలుస్తోంది. అదే సమయంలో.. యువతకు ఎక్కువగా ప్రాధాన్యం ఇచ్చి.. ఉద్యోగాలు పక్కన పెట్టి వారికి రాజకీయంగా అవకాశం కల్పించేందుకు మరో వ్యూహం వేస్తున్నారని అంటున్నారు. ప్రస్తుతం యువతలో జగన్‌కు తిరుగులేని క్రేజ్ ఉంది. సచివాలయ ఉద్యోగాలు, వలంటీర్లతో ఎక్కువ మంది యువత తమకు ఏదో ఒక ఉపాధి దొరికిందన్న సంతోషంలో ఉన్నారు.మూడేళ్లలో మరిన్ని వలంటీర్ పోస్టులు, సచివాలయ ఉద్యోగాలు ఖాళీ అవ్వడం.. వాటిని భర్తీ చేయడం జరగడం కామన్. ఇక ఇప్పటికే వైసీపీలో యువతకు ఎక్కువ ప్రాధాన్యం ఉంది. అన్ని పదవుల్లోనూ కొత్త వారే ఉన్నారు. వచ్చే ఎన్నికలలోపే.. పార్టీలోకి ఎక్కువగా యువతను తీసుకుని.. వారికి కార్యదర్శులుగా పదవులు ఇచ్చి.. రాజకీయంగా ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా.. గెలుపును సొంతం చేసుకునేలా ముందుకు సాగాలని జగన్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. అంటే.. ఇప్పటి వరకు ఉన్న సమస్యలు అలానే ఉన్నప్పటికీ.. వ్యక్తిగత లబ్ధి, గుర్తింపు కనుక లభిస్తే.. తిరిగి ఓటు బ్యాంకు తనకే సొంతం అవుతుందని జగన్ భావిస్తున్నట్టు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరి ఇది ఏమేరకు సక్సెస్ అవుతుందో చూడాలి.

## మూడు జిల్లాల్లో ...ముచ్చెమటలు

ఒంగోలు, మే 17, (న్యూస్ పల్స్)ఏపీలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షం టీడీపీని కాపాడుతున్న జిల్లాలు ఏవైనా ఉంటే.. మూడే మూడు అంటున్నారు పరిశీలకులు. ఒకటి విశాఖపట్నం, రెండు గుంటూరు. మూడు ప్రకాశం. గత ఎన్నికల్లో ఈ మూడు జిల్లాల్లోనూ ఒకింత గౌరవప్రదమైన ఓట్లు సంపాయించుకోవడంతోపాటు.. నాయకులు కూడా గెలిచారు. విశాఖలో నలుగురు ఎమ్మెల్యేలు, గుంటూరులో ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ, ప్రకాశంలో నలుగురు ఎమ్మెల్యేలు పార్టీకి దక్కారు. దీంతో ఈ మూడు జిల్లాలు కూడా పార్టీని నిలబెట్టాయనే చర్చ అప్పట్లో బాగానే సాగింది. అయితే.. ఇప్పటికి రెండేళ్లు పూర్తయ్యాయి. మరి ఇప్పుడు ఈ మూడు జిల్లాల్లో టీడీపీ పరిస్థితి ఎలా ఉంది ? గెలిచిన నేతలు ఏం చేస్తున్నారు ? ఓడిపోయినా.. గౌరవప్రదమైన ఓట్లు సంపాయించుకున్న టీడీపీ సీనియర్లు ఎలా ఉన్నారు ? పార్టీ అభ్యున్నతికి ఏమేరకుకృషి చేస్తున్నారు? ఈ విషయాలు పరిశీలిస్తే.. ఒకింత ఇబ్బందిగానే సమాధానం వస్తోంది.విశాఖలో టీడీపీకి చెందిన ఒక ఎమ్మెల్యేనేరుగా వైసీపీకి మద్దతు ప్రకటించారు. మరో ఎమ్మెల్యే తటస్థంగా ఉన్నారు. ఇటీవల తెరమీదికి వచ్చిన విశాఖ ఉక్కు ఉద్యమ నేపథ్యంలో ఆయన తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా సమర్పించారు. మరో ఎమ్మెల్యే ఎప్పుడు పార్టీ మారదామా ? అని కాచుకుని ఉన్నారు. గుంటూరు విషయాన్ని తీసుకుంటే.. ఇక్కడ ఓ ఎమ్మెల్యే పార్టీ జంప్ చేసేశారు. గెలిచిన మరో ఎమ్మెల్యే పార్టీలోనే ఉన్నప్పటికీ.. ఆయన కూడా చురుగ్గా వ్యవహరించలేక పోతున్నారనే వాదన వస్తోంది. గుంటూరు ఎంపీ కూడా అవసరమైతేనే పార్టీ విషయంలో మాట్లాడుతున్నారు. పైగా ప్రజలకు, పార్టీ నేతలకు అసలుఅందుబాటులో కూడా ఉండడం లేదనే టాక్ వినిపిస్తోంది.మరోవైపు ప్రకాశం జిల్లాలో నలుగురు గెలిచినా.. ఒకరు పార్టీకి దూరమయ్యారు. మిగిలిన ముగ్గురులో ఒకరు ప్రభుత్వ కేసులతో ఉక్కిరి బిక్కిరి కి గురవుతూ.. పార్టీ విషయంలో పెద్దగా యాక్టివ్‌గా ఉండలేక పోతున్నారు. మరో ఎమ్మెల్యే తన వర్గంలోనే వ్యతిరేకతను ఎదుర్కొంటుండగా.. ఇంకో ఎమ్మెల్యే మాత్రం తన మానాన తను పనిచేసుకుంటున్నారు. ఈ పరిణామాలను బట్టి చూస్తే టీడీపీకి కాస్తో కూస్తో పట్టున్న ఈ మూడు జిల్లాల్లో కూడా పార్టీ పరిస్థితి ఇతర ఓడిపోయిన జిల్లాల మాదిరిగానే ఉందనే తెలుస్తోంది.పార్టీని గాడిలో పెట్టేందుకు? జిల్లాల నేతలతో చర్చించేందుకు అధినేత చంద్రబాబు సమయం ఇవ్వడం లేదు. లోకేష్ వచ్చినా.. పైపైనే పనికానిచ్చి వెళ్లిపోతున్నారు. దీంతో ఆయా జిల్లాల్లో పరిస్థితి టీడీపీకి ఇబ్బందిగానే ఉందని చెబుతున్నారు పరిశీలకులు. వచ్చేఎన్నికల నాటికి ఈ పరిస్థితిని మార్చుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ఇక, ఓడిపోయిన నేతలు చాలా వరకు పార్టీ మారిపోయారు. మరికొందరు అసంతృప్తితో ఉన్నారు. ఇంకొందరు.. అసలు పార్టీలో ఉన్నారో లేరో కూడా తెలియడం లేదు. ఇదీ ఇప్పుడు మూడు జిల్లాల్లో పరిస్థితి మరి చంద్రబాబు ఈ జిల్లాల్లో పట్టు సాధించేందుకు ఏం చేస్తారో చూడాలి.

## పులికనుమ ప్రాజెక్ట్ సామర్థ్యాన్ని 5 టీఎంసీలకు పెంచి

### ఆదోని నియోజకవర్గానికి త్రాగునీరు, సాగునీరు అందించాలి
### రాయలసీమ కో ఆర్డినేషన్ కమిటీ(ఖీఅఅ)డిమాండ్

కౌతాళం రాయలసీమ కో ఆర్డినేషన్ కమిటీ(ఖీఅఅ)ప్రాజెక్టుల సందర్శన యాత్రలో భాగంగా రాష్ట్ర కార్యవర్గం నేడు పులికనుమ ప్రాజెక్టును సందర్శించారు.ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామలింగయ్య మాట్లాడుతూ 14 సంవత్సరాల కిందట మూడు టీఎంసీల సామర్థ్యంతో పులికనుమ ప్రాజెక్టును నిర్మించిన గత మూడు సంవత్సరాల నుండి ముప్పై వేల ఎకరాలకు నీళ్లు అందించాలనే లక్ష్యంతో 750 క్యూసెక్కులు నింపడానికి బదులు ఆరువందల క్యూసెక్కులు నింపుతూ 26400 ఎకరాలకు సాగునీరు అందిస్తున్న నీటి పారుదల శాఖ హేయమైన చర్యని అందరూ వ్యతిరేకించాలని అన్నారు. లెక్కల్లో మాత్రం 750 క్యూసెక్కులు మూడు దశల్లో ఎత్తిపోస్తున్నమని చెపుతున్న ప్రాజెక్టులో నింపేది మాత్రం 600 క్యూసెక్కులే అని ,మిగితా 150 క్యూసెక్కులు దొడ్డి దారిన ఎవరు తరలించుకు పోతున్నారో అధికారులు ప్రజలకు లెక్క చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇకనైనా అధికారులు అలసత్వం వీడి ఇక్కడి ప్రాంత రైతులకు న్యాయం చేయాలని అన్నారు. రాష్ట్ర మీడియా ఇంఛార్జి నాగరాజు మాట్లాడుతూ సుగ్గికి, వలసలకు మారుపేరైన కోసిగి ,ఆదోని మండలాలకు సంపూర్ణ న్యాయం జరగాలంటే పులికనుమ ప్రాజెక్ట్ సామర్థ్యం 5 టీఎంసీలకు పెంచడమే సముచితమని దాని కోసం ఇక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రెండు టీఎంసీల సామర్థ్యం పెంచిన సాగుభూమి ముంపుకు గురికానటువంటి భౌగోళిక పరిస్థితి ఇక్కడ ఉందని ,దీన్ని గమనంలో ఉంచుకొని సంబంధిత శాఖ అధికారులు సరైన ప్రణాళికను రూపొందించాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రాజెక్ట్ దిగువున ఉన్న చింతకుంట, కోసిగి గ్రామాల ప్రజలు త్రాగునీటి ఎద్దడితో అల్లాడుతున్న పైన ప్రాజెక్టు ఉన్న గుక్కెడు నీళ్ల కోసం అంగలార్చే పరిస్థితికి కారణం ఎవ్వరిని ప్రశ్నించారు. ఇకనైనా ఇక్కడి ప్రజాప్రతినిధులు ఆలోచించి పులికనుమ ప్రాజెక్టు సామర్థ్యం 5 టీఎంసీలు పెంచేందుకు, కోసిగి మండల కేంద్రానికి త్రాగునీరు అందించేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ సి సి రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు, రవి,నగేష్, శాంతరాజు,అనిల్,గోపాల్,రాజ్ కుమార్, గోవింద రాజు,నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మనం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆక్సిజన్ వితరణ

విశాఖపట్నం కరోనా సెకండ్ వేవ్ కారణంగా పరిస్థితులు రోజు రోజుకి చేజారుతున్న తరుణంలో కరోనా కారణం కంటే...భయం కారణంగా ఎక్కువ శాతం మరణాలు సంభవిస్తున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రి లో ఆక్సిజన్ అందుబాటులో ఉంది అని తెలియజేయడానికి ఎలమంచిలి గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉన్న ఆక్సిజన్ సిలిండర్లు ఎప్పటికప్పుడు దాత కుంద్రపు అప్పారావు ఆర్థిక సహాయంతో మనం చారిటబుల్ ట్రస్టు సభ్యులు ఫుల్ ఫిల్ చేసి హాస్పిటల్లో అందుబాటులో ఉంచుతున్నారు. అందులో భాగంగానే నేడు ఖాళీ ఐన ఆక్సిజన్ సిలండర్స్ ని ఫుల్ ఫిల్ చేసి డాక్టర్ వినోద్ కుమార్ గారికి మనం సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా దాత కుంద్రపు అప్పారావు మాట్లాడుతూ ఇప్పుడున్న విపత్కర పరిస్థితుల్లో పదిమందికి ప్రాణవాయువు నా ద్వారా అందించడం మనసుకు ఆనందంగా ఉందని, ఎలమంచిలి లోనే కాకుండా అచ్యుతాపురం లో కూడా ఆక్సిజన్ సిలిండర్లు అందిస్తున్నానని తెలియజేసారు.అలాగే మనం చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ మురుకుర్తి గోపి మాట్లాడుతూ ఇప్పుడున్న కరోనా సెకండ్ వేవ్ చాలా ప్రమాదకరంగా ఉంది అని.. చాలామంది ఈ వైరస్ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు అని..దీనిని నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని.. ప్రతి ఒక్కరు మాస్కులు ధరించి...అవసరం అయితేనే బయటకు రావాలని,అలా వచ్చిన సరే భౌతిక దూరం పాటిస్తూ చాలా జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. అలాగే ఈ కష్టకాలంలో ప్రాణవాయువుని అందిస్తున్నందుకు కుంద్రపు అప్పారావు గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దాత కుంద్రపు అప్పారావు, ట్రస్ట్ ప్రెసిడెంట్ మురుకుర్తి గోపి, జాయింట్ సెక్రటరీ సూరకాసుల శివ ప్రసాద్,కర్రి వీరు నాయుడు( మాస్టారు), తంగేటి ప్రకాష్, మళ్ళ తులసి (ఆడిటర్), కరెడ్ల సూర్య ప్రకాష్ మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరవాడలో సంపూర్ణ లాక్ డౌన్ కొనసాగుతోంది

విశాఖపట్నం పరవాడ పారిశ్రామిక ప్రాంతంలో కరోనా మహమ్మారి విజృంభిస్తుండడంతో పరవాడ గ్రామపంచాయతీ పరిధిలో గల వివిధ రకముల వ్యాపారస్తులకు మరియు హోటల్స్ నిర్వాహకులకు మరియు పరవాడ గ్రామ ప్రజలకు సంపూర్ణ లో లాక్ డౌన్ కొనసాగిస్తున్నట్లు సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ఓ ప్రకటనలో తెలిపారు.పరవాడ గ్రామంలో కోవిడ్ 19 విజృంభిస్తున్నదీదున్న సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులు మరియు గ్రామ పెద్దలు ప్రజలు నిర్ణయం మేరకు తే 18.05.2021 ది మంగళవారం పూర్తిస్థాయిలో సంపూర్ణ లాక్ డౌన్ చేయుటకు నిర్ణయించడమైనది నేటి ఉదయం నుండి పూర్తిస్థాయిలో సంపూర్ణ లాక్డౌన్ పరవాడ గ్రామంలో జరుగుతున్నందున ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించవలసిందిగా కోరడమైనది అలాగే మంగళవారం జరుగు వారపు సంత ను తాత్కాలికంగా రద్దు చేయడమైనదిప్రజలందరూ కూడా బయట తిరగకుండా సంపూర్ణ లాక్ డౌన్ కు సహకరించవలసిందిగా కోరారు.

## ఏసీబీ వలలో గ్రామ రెవెన్యూ అధికారి

విజయనగరంవిజయనగరం జిల్లా, గరివిడి మండలం, బొండపల్లి క్లస్టర్, గ్రామ రెవెన్యూ అధికారి ఏసీబీ వలలో చిక్కాడు. సోమవారం ఉదయం గరివిడి డి. అబద్ధం రెండు వేల రూపాయలు లంచం తీసకుంటునప్పుడు ఏసీబీ బృందం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. మెరకముడిదం మండలం, సిరిదేవి పురం గ్రామం వాలంటీర్ సీతారాం తన తండ్రి పేరు మీద గల వ్యవసాయ పొలము నకు సంబంధించిన పాత 1బీ, పాసు పుస్తకాలు మార్చి కొత్తవి కావాలని వీఆర్వో ను సంప్రదించాడు. అందుకు గాను రూ 3000 లంచం డిమాండ్ చేసాడు. అడ్వాన్స్ గా రూ 1000 రూపాయలు ఆదివారం తీసుకున్నాడు. మిగిలిన రెండు వేల రూపాయలం లంచం సోమవారం తీసుకుంటుండగా విజయనగరం ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు.

## కర్ఫ్యూ ఉల్లంఘనులపై కేసులు నమోదు

ఏలూరుపశ్చిమ గోదావరి జిల్లాలో కరోనా వైరస్ వ్యాప్తి నీ అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. సోమవారం నాడు కర్ఫ్యూ అమలు సమయంలో లో ఏలూరు టు టౌన్ పరిధిలో విజయ విహార్ సెంటర్ వద్ద కర్ఫ్యూ నియమ నిబంధనలను ఉల్లంఘించి రోడ్లపై సహేతుక కారణాలు లేకుండా తిరుగుతున్న వ్యక్తులను అడ్డుకున్నారు. కౌన్సిలింగ్ ఇచ్చి మూడు క్రిమినల్ కేసులు నమోదు చేసారు. పరచినారు. కర్ఫ్యూ అమల సమయంలో అనవసరంగా రోడ్లపై మోటార్ సైకిల్ తో తిరిగి తే ఆటువంటి వారిపై నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేస్తామని వారి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## ఆ రెండు రత్నాలపైనే ఆశ

విజయవాడ, మే 17, (న్యూస్ పల్స్)ఎప్పుడు ఎన్నికలు జరిగినా మాదే విజయం! మాకే ప్రజలు మొగ్గు చూపుతారు".. ఇదీ వైసీపీ నేతలను ఎవరిని కదిలించినా వినిపిస్తున్న మాట. మరి దీనికి కారణం ఏంటి ? అని ఎవరైనా అడిగితే.. మేం అమలు చేస్తున్న నవరత్నాలేనని వారు బదులిస్తున్నారు.కానీ, వాస్తవానికి ముఖ్యమంత్రి జగన్ మాత్రం నవరత్నాలకన్నా.. కూడా రెండే రెండు రత్నాలను ఆయన నమ్ముకున్నట్టు తాజాగా జరిగిన పరిణామాలను బట్టి తెలుస్తోంది. ప్రస్తుతం జగన్ అనుకూల మీడియలో ఈ రెండు విషయాలపైనే ఎక్కువగా ఫోకస్ పెడుతున్నారు. ఈ రెండు రత్నాలే.. ఇటీవల మునిసిపల్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసేందుకు దోహద పడ్డాయని కూడా విశ్లేషిస్తున్నారు.ఔను. పింఛన్లు అనే తొలిరత్నం వైసీపీకి అపరసంజీవనిగా పనిచేస్తోందని అంటున్నారు. నిజానికి పింఛన్లు.. గతంలో వైఎస్ ఇచ్చారు. తర్వాత .. చంద్రబాబు సైతం కొనసాగించారు. పెంచారు కూడా. కానీ.. వైసీపీ సర్కారు విషయంలో మాత్రం ఇది ఒక మేలిమి రత్నంగా ఎందుకు మారింది? అంటే.. నేరుగా ఇంటికే తీసుకువెళ్లి ఇవ్వడం.. అది కూడా ఉదయం ఇంకా పొద్దు పొడవకముందుగానే 5 గంటలకే తలుపు తట్టి మరీ.. పింఛన్లు ఇవ్వడం వంటివి మహిళల్లోను, వృద్ధుల్లోనూ సానుకూలతను భారీ ఎత్తున పెంచాయి. గతంలో అయితే.. పింఛను తీసుకునేందుకు వారు ఆఫీస్‌లకు వెళ్తే.. ఎప్పుడు ఇంటికి తిరిగి వస్తారో తెలియని పరిస్థితి. ఈ క్రమంలో కూలి పనులకు వెళ్లేవారు సైతం ఆ రోజు పనులు పోగొట్టుకున్న పరిస్థితి కూడా ఉంది. కానీ, ఇప్పుడు ఇంటికే తెచ్చి ఇవ్వడం వల్లవారు.. జగన్ కు జై కొడుతున్నారు.పింఛన్ల తర్వాత.. ప్రజలు ఎక్కువగా జగన్ ప్రభుత్వం వైపు మొగ్గు చూపించడానికి దోహదపడుతున్న కీలక పథకం అమ్మ ఒడి! ఇది ప్రభుత్వం చేయించిన సర్వేల్లోనూ స్పష్టంగా తెలిసింది. ప్రతి తల్లి బ్యాంకు అకౌంటులోనూ 15 వేల రూపాయలను జనవరిలో ఇస్తుండడం బాగా వర్కవుట్ అవుతోంది. దీనివల్ల వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు, అప్పులు తీర్చుకునేందుకు, చిన్నారులకు మంచి సౌకర్యాలు కల్పించేందుకు అవకాశంగా మారింది.నెలనెలా ఇస్తున్న పింఛన్లకు తోడు ఏడాదికి ఒకసారి ఇస్తున్న ఈ నిధులు పేదల కు వరంగా మారాయి. దీంతో మహిళలు ఎక్కువగా జగన్ సర్కారు ఇచ్చే అమ్మ ఒడి కోసం ఏటా జనవరి రాగానే పండగ కోసం ఎదురు చూస్తున్నట్టుగా ఎదురు చూస్తున్నారు. ఈ పథకం కూడా జగన్ ప్రభుత్వానికి మైలు రాయిగా మారిందనే విశ్లేషణలు వస్తున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే ఈ రెండు రత్నాలపై దృష్టి పెట్టిన ప్రభుత్వం వచ్చే ఏడాది మరింతగా వీటిని పెంచాలని నిర్ణయించుకుంది.

## పాలస్తీనాపై దాడులు వెంటనే నిలిపివేయాలి

### సిపిఐ (యం.ఎల్) నేత మల్లే పల్లి ప్రభకర్

హైదరాబాద్ మే 17 పాలస్తినా పై ఇజ్రాయిల్ దాడులను తక్షణమే ఆపేయాలని సిపిఐ యం.ఎల్ రెడ్ ఫ్లాగ్ కేంద్ర కమిటి సభ్యుడు రాష్ట్ర కార్యదర్శి మల్లే ప్లి ప్రభకర్ డిమాండ్ చేశారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు నిలిపివేయాలి సామ్రజ్రవాదం నశించాలి అనే అన్ లైన్ సభలో అయన మాట్లాడుతూ అమెరికా అండతో పశ్చిమాసియాపై అదిపత్యం కోసం ఇ్రాయిలో యుద్ధ ఉన్మాదశక్తిగా మారిందని విమర్శించారు. 1948 నుంచి ఇప్పటి వరకు పాలస్తినీయులకు సోంత భూ బాగం లేకుండా చేశరని ఐక్యరాజ్యసమితి తిర్మానాంను అమలు చేయకుండా మరణహోమాన్ని సృష్టిస్తున్నరని విమర్శించారు.జాతిహంకార దాడులను ఇజ్రాయిలో మానుకోవాలని డిమాండ్ చేశారు.సామ్రాజ్యావాద మద్దతు ఉన్న ఇజ్రయిలో నెతన్యాహు ప్రభుత్వం గాజా పై పూర్తి స్థాయి యుద్దానికి పదాతి దళాలను మెపరించదని పాలస్తీనాకు ఉన్న స్వతంత్ర రాజ్య ఏర్పాటు హక్కును ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రగతీశీల శక్తులు ఉద్యమంచాలన్నారు. అమెరికా స్వర్థం పలితంగా అనేక మంది అమయక ప్రజలు బలి అవుతున్నరని మే 17 న పాలస్తినా సంఘిబావా దినంగా సిపిఐ యం.ఎల్ రెడ్ ఫ్లాగ్ అధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నిర్వహించిడం జరుగుతుందన్నారు. జియోనిస్టీల జాత్యహంకార యుద్దని వ్యతిరేకిద్దం పాలస్తీనీయులకు స్వేచ్చనుకల్పించాలన్నారు.సామ్రజ్య దానికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్మించాలన్నారు.

## మే నెలాఖరు వరకూ ఏపీలో కర్ఫ్యూ పొడిగింపు

అమరావతి మే 17 ఏపీలో కర్ఫ్యూను నెలాఖరు వరకూ పొడిగించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించారు. ఫలితాలు రావాలంటే కనీసం నాలుగు వారాలు కర్ఫ్యూ ఉండాలని సీఎం పేర్కొన్నారు. కర్ఫ్యూ విధించి సుమారు 10 రోజులే దాటిందని ఆయన పేర్కొన్నారు. రూరల్ ప్రాంతంలో కేసులు పెరగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. కరోనా కట్టడి చర్యలపై సీఎం వైఎస్ జగన్ తన క్యాంపు కార్యాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం ఆళ్ల నాని, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.వాలంటీర్లు, ఆశావర్కర్లు, సచివాలయాల వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. కోవిడ్ కారణంగా తల్లిదండ్రులు ఎవరైనా చనిపోతే వారి పిల్లలను ఆదుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. వారికి ఆదుకునేలా ఆర్థికసహాయంపై తగిన కార్యాచరణ రూపొందించాలన్నారు. వారి పేరు మీద కొంత మొత్తాన్ని డిపాజిట్ చేసేలా, దానిపై వచ్చే వడ్డీ ప్రతినెలా వారి ఖర్చులకోసం వచ్చేలా ఆలోచనలు చేయాలని అధికారులకు సీఎం ఆదేశించారు.

## ఉపాధి హామీ పనులను ఆకస్మిక తనిఖీ

### పని ప్రదేశంలో ఉపాధి హామీ మస్టర్లను తనిఖీ
### - సోషల్ ఆడిటర్ డీఆర్ పి సునీత

ములుగు మే17: ములుగు జిల్లా ములుగు మండలంలోని బండారుపల్లి గ్రామ పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా అడవిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సోషల్ ఆడిటర్ సునీత సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె బండారుపల్లి గ్రామపరిది అడవి లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అలాగే, ఉపాధి హామీ పనిప్రదేశంలో పని చేసే వారి పేర్లనే మస్టర్లలో హాజరు వేసేలా మేట్‌లు చూడాలని ఆమె పేర్కొన్నారు. వేసవికాలం నేపథ్యంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు ఉదయం ఆరు గంటలకే పనిలోకి వచ్చి, పదిన్నర గంటల వరకు పని చేసుకుని వెళ్ళాలని ఆమె సూచించారు. తమ వెంట తాగునీటిని విదిగా తెచ్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కూచన సతీష్ కుమార్, పర్యవేక్షకులు చంద్రగిరి సంతోష్ ,కూలీలు. సిహెచ్ రవి ఇ.రామన్న సిహెచ్ రాజు, బిక్షపతి,యస్.వెంకటేశ్వర్లు మధుకర్, మంజుల, పుష్పక్క. స్వరూప, 40 గ్రూప్ ల సభ్యులు పాల్గొన్నారు

# లాక్ డౌన్ వేళలను కుదించడం కాదు, చిరు వ్యాపారులను, దినసరి కూలీలను ఆదుకోవాలి

ఎమ్మిగనూరు ( విభారె) ఎమ్మిగనూరు టౌన్ లోని ఇండోర్ స్టేడియంలో ఎమ్మిగనూరు తాలూకా జనసేన పార్టీ నాయకులు బి. సి. నాగరాజు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం, అధికారిక ప్రజా ప్రతినిధిలు కరోనా మహమ్మారి నియంత్రణకు చేపడుతున్న చేర్యల్లో భాగంగా సంపూర్ణ లాక్ డౌన్, లాక్ డౌన్ వెలల్లో కుదింపు వంటి నిర్ణయాలు సమంజసమైనవే అయినప్పటికి, దీనివల్ల దినసరి కూలీలు, చిరు, ఫుట్ పాత్ వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని, వీరికి రోజువారీ వ్యాపారం, పనులు, కూలీలు గడిస్తేనే వారి, వారి కుటుంబ జీవనం సాగేదని, ఇక్కడ ప్రభుత్వం చేపట్టే సంపూర్ణ లాక్ డౌన్, లాక్ డౌన్ వెలల్లో కుదింపు వంటి నిర్ణయాలు వల్ల దినసరి కూలీలు, చిరు, ఫుట్ పాత్ వ్యాపారులకు తగినంత సమయం అనుకూలించక పూర్తిగా సతమతమై నానా ఇబ్బందులకు గురి అవుతారని, కావున ఈ అధికారిక ప్రజా ప్రభుత్వం, ప్రతినిధిలు కరోనా మహమ్మారి నియంత్రణకు చేపడుతున్న చేర్యలకు తీసుకునే నిర్ణయాలకు ముందు కడునిరుపేదలైన ప్రతి దినసరి కూలీలు, చిరు, ఫుట్ పాత్ వ్యాపారులు, బిపిఎల్ కార్డ్ కుటుంబీకులకు నెలకు రూ. 5,000/- లు వారి అకౌంట్లలో వేయాలని డిమాండు చేశారు. అలాగే నిన్న మన సీ. యం. జగన్ మోహన్ రెడ్డి గారు కరోనా మహమ్మారి వల్ల మరణించిన వారి దహన సంస్కారాలకు ప్రకటించిన రూ. 15,000/- ఇవ్వడం గొప్ప విషయం కాదని, కోరోనా మహమ్మారి బారిన పడిన వారిని అన్నీ విధాలా ఆదుకొంటున్నాం అని గొప్పలు చెప్పుకొంటున్న ఈ ప్రభుత్వం బ్రతికుండగా కరోనా బారిన పడి హోం కోరంటైమ్, హాస్పిటల్ కోరంటైమ్ లో ఉండి చికిత్స పొందుతున్న వారికి సరైన, మెరుగైన, మౌలికమైన వైద్య సదుపాయాలు, మందులు, భోజనం కల్పించి, ఏర్పాటు చేసి, ఇచ్చి బ్రతికించాలని, కరోనా బారిన పడి మరణిస్తున్న ఎంతోమంది జర్నలిస్టులకు, ప్రజలకు భీమా కల్పించాలని, మరణించిన ప్రతి ఒక్కరికీ రూ. 10,00,000/- లు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు తెలుగు రామలింగడు, పరమేష్, ఉరుకుందు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 87 వ వార్డులో హైపోక్లోరైడ్ ద్రావణం పిచికారీ

విశాఖపట్నం జీవీఎంసీ 87 వ వార్డు లో తమ సొంత నిధులతో హైపోక్లోరైడ్ మరియు బీచింగ్ పౌడర్ ను వార్డు మొత్తం సోమవారం పిచికారి చేయించారు. జివిఎంసి సిబ్బందితో కలిసి తమ వార్డు మొత్తం పర్యటించి వార్డు లోని అన్ని వీధులను శుభ్రపరచుకోవాలి అని ముఖ్యంగా వ్యక్తిగత శుభ్రత చాలా అవసరమని అన్నారు. అలాగే అత్యవసరమైతే గానీ బయటకు వెళ్లకూడదని

తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్ళవలసి వస్తే మాస్కు ధరించాలని శానిటైజర్ ఉపయోగించాలని భౌతిక దూరాన్ని పాటించాలని ప్రజలనుద్దేశించిమాట్లాడారు. ఇలాంటి కరోనా కష్టకాలంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే వార్డులోని చాలా ముఖ్యమైన సన్నిహితులు అందరినీ కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరూ ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు . కార్పొరేటర్ జగన్ గారి సొంత నిధులతో ఆఫీసు నుండి జీవీఎంసీ సిబ్బంది తో బ్లీచింగ్ పౌడర్ ను, హైపోక్లోరైడ్ ద్రావణాన్ని వార్డ్ పరిధిలోని పలు విదుల లో జల్లించడం జరిగింది ఈ కార్యక్రమంలో మజ్జి అప్పారావు సిరసపల్లి శ్రీనివాసరావు పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమం నకు నిత్యావసర సరుకులు అందజేసిన సి ఐ

దర్శి ( విభారె) ప్రకాశం జిల్లా దర్శి లో కురిచేడు రోడ్డు లో శ్రీ షిర్డీ సాయిబాబా వృద్ధాశ్రమం లో వృద్ధులు కు ప్రతిరోజు అన్నదానం చేస్తారు. ఈ కార్యక్రమం లో భాగంగా సోమవారం దర్శి సి ఐ భీమానాయక్ వృద్ధాశ్రమం ను సందర్శించి వృద్ధాశ్రమ నిర్వాహకులు ను అభినందించారు. అంతే కాకుండా తమ వంతు సహాయంగా బియ్యం, నిత్యావసర సరుకులు అందచేయడం జరిగింది. ఈ సందర్బంగా సి ఐ భీమానాయక్ కు వృద్ధాశ్రమ నిర్వాహకులు, వృద్ధులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీఐ భీమానాయక్ తో పాటు వృద్ధాశ్రమ నిర్వాహకులు, వృద్ధులు పాల్గొన్నారు.

## సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలు పంపిణీ

పత్తికొండ ఈ రోజు పత్తికొండ మండలం లో మార్కెట్ యార్డ్ నందు రైతు భరోసాకేంద్రం వద్ద అన్ని గ్రామాలకు దశల వారిగా ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తున్న వేరుశెనగ విత్తన కాయలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగ పరుచుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నాగరత్నమ్మ, సర్పంచ్ కొమ్ము దీపిక రైతులను ఉద్దేశించి మాట్లాడుతూప్రభుత్వం రైతులకు సబ్సిడీతో వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తుందని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ మహమ్మద్ ఖాద్రి రైతులకు తెలిపారు.

# ఇలా చేస్తే.. థర్డ్ వేవ్ అస్సలు రాదట?

ప్రస్తుతం దేశం లో సెకండ్ వేవ్ కరోనా వైరస్ విజృంభిస్తుంది. ఈ నేపథ్యం లో కరోనా వైరస్ పేరెత్తితే చాలు ప్రజలందరూ ఉలికిపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కేసుల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతున్న నేపథ్యం లో ప్రజలందరూ బెంబేలెత్తి పోతున్నారు. మొదటి రకం కరోనా వైరస్ తో పోల్చి చూస్తే రెండవ రకం కరోనా వైరస్ మరింత తీవ్ర స్థాయిలో ప్రభావం చూపుతూ ఉండడం అటు ప్రజలను బెంబేలెత్తిస్తోంది అని చెప్పాలి. ఇలాంటి నేపథ్యంలో రోజు రోజుకు వైరస్ కేసులు సంఖ్య అంతకంతకూ పెరిగి పోతోంది. ప్రజలలో వైరస్ భయం కూడా అంతకంతకు పెరిగి పోతూ ఉండటం గమనార్హం.ఇలా రోజు రోజుకు కరోనా సెకండ్ విజృంభిస్తు అందరిలో ప్రాణ భయానికి కలిగిస్తూ ఉంటే అటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వైరస్ నియంత్రణకు చర్యలు చేపడుతున్నాయ్. ఇలాంటి తరుణం లోనే ఇక ప్రజలం దరినీ మరింత భయాందోళనకు గురి చేసినందుకు కరోనా వైరస్ మూడవ దశ కూడా ఉంటుంది అంటూ వార్తలు వస్తూ ఉండడం అందరినీ బెంబేలెత్తి స్తోంది.త్వరలోనే భారత్లో కరోనా వైరస్ మూడవదశ ఉండే అవకాశం ఉంది అంటూ ఎంతో మంది వైద్య నిపుణులు కూడా చెబుతూ ఉండడం మరింత ఆందోళన కలిగిస్తోంది.అయితే ఇప్పటికే కరోనా వైరస్



సెకండ్ వేవ్ తో అల్లాడిపోతూ థర్డ్ వేవ్ వస్తుందేమో అని భయభ్రాంతులకు గురి అవుతుంటే ఇటీవలేమధ్యప్రదేశ్మంత్రి ఉష ఠాకూర్ బాధ్యతారహితమైన వ్యాఖ్యలు చేశారు. యజ్ఞం నిర్వహిస్తే ఇక పూర్తిగా పర్యావరణం శుద్ధి అయి థర్డ్ వేవ్ అపాయం నుంచి తప్పించుకోవచ్చు అంటూ చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే మంత్రి వ్యాఖ్యలు కాస్త ఎంతో చర్చనీయాంశంగా మారిపోయాయి. ఇప్పటికే కరోనా తో ప్రజలందరూ బెంబేలెత్తిపోతు ఉంటే ఇక మంత్రి ఇలాంటి బాధ్యతారహి తమైన వ్యాఖ్యలు చేయడం ఏంటి అంటూ అందరూ విమర్శలు చేస్తున్నారు.

# హెడెన్ నాతో 2-3 ఏళ్లు మాట్లాడలేదు: ఊతప్ప




న్యూఢిల్లీ: ఆటలో గెలుపోటములు సహజం. క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగితే మైదానం వెలుపల ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లతోనైనా ఇట్టే కలిసిపోవచ్చు. ముఖ్యంగా సీనియర్ల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటే అవి కెరీర్పరంగా కూడా ఉపయోగపడతాయి. కానీ, చిన్న చిన్న పొరపొచ్చాల వల్ల మనకు స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తికి దూరంగా ఉండాల్సి వస్తే బాధ పడటం సహజం. టీమిండియా వెటరన్ ప్లేయర్ రాబిన్ ఊతప్పకు ఇలాంటి అనుభవమే ఎదురైంది. టీ20 వరల్డ్ కప్- 2007 నాటి మ్యాచ్లో భాగంగా చోటుచేసుకున్న స్లెడ్జింగ్ కారణంగా మ్యాథ్యూ హెడెన్తో చాలాకాలం పాటు అతడితో మాట్లాడలేకపోయానని ఊతప్ప తాజాగా వెల్లడించాడు.సౌరభ్ పంత్ యూట్యూబ్ షో.. 'వేకప్ విత్ సౌరభ్'లో ఊతప్ప మాట్లాడుతూ.. " ఆ మ్యాచ్లో గౌతీ(గౌతం గంభీర్), నేను.. ఆండ్రూ సైమండ్స్, మిచెల్ జాన్సన్, బ్రాడ్ హాడిన్ స్లెడ్జింగ్ను తిప్పికొట్టాం. అయితే, ఒక వ్యక్తిగా, బ్యాట్స్మెన్గా నాకెంతో స్ఫూర్తిగా నిలిచిన మాథ్యూ హెడెన్తో కూడా ఇలాంటి పరిస్థితే ఎదురుకావడం కాస్త కష్టంగా తోచింది. తను బ్యాటింగ్ చేస్తున్న సమయంలో నన్ను ఉద్దేశించి ఏదో అన్నాడు. నేను కూడా తనకు దీటుగా బదులివ్వాలని నిర్ణయించుకున్నాను. అలా ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. అయితే, అది అక్కడితో ముగిసిపోలేదు.ఈ ఘటన జరిగిన తర్వాత రెండు, మూడేళ్ల పాటు అతడు నాతో మాట్లాడలేదు. నాకు దూరంగా ఉండేవాడు. అది నన్ను చాలా బాధించింది. ఆ మ్యాచ్లో మేం గెలిచాం. కానీ, నా రోల్మోడల్తో మాట్లాడే అవకాశం కోల్పోయానువవ అని చెప్పుకొచ్చాడు. అయితే, తన కెరీర్లోనే అత్యంత గొప్పదైన మ్యాచ్ అదేనని, ఆటను పూర్తిగా ఆస్వాదిస్తూనే ప్రత్యర్థి జట్టుకు చుక్కలు చూపించామని గుర్తుచేసుకున్నాడు. కాగా దక్షిణాఫ్రికాలోని డర్బన్లో జరిగిన టీ20 ప్రపంచకప్ సెమీ ఫైనల్లో ధోని సేన ఆస్ట్రేలియాను ఓడించిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పటివరకు 46 వన్డేలు, 13 టీ20 మ్యాచ్లు ఆడిన ఊతప్ప వరుసగా 934, 249 పరుగులు చేశాడు.

# సినిమా సంబరాల బడ్జెట్ను ఇలా మళ్లించాడు




బాలీవుడ్లో సుదీర్ఘ చరిత్ర ఉన్న బేనర్లలో యశ్ రాజ్ ఫిలిమ్స్ ఒకటి. భారతీయ సినిమా పరిశ్రమంలో 50 ఏళ్ల ఘన ప్రస్థానం ఆ సంస్థది. 1970లో దర్శక నిర్మాత యశ్ చోప్రా ఈ సంస్థను మొదలుపెట్టాడు. గత ఏడాదితో దానికి 50 ఏళ్లు నిండాయి. ఈ సందర్భంగా ఏడాది పాటు 50వ వార్షికోత్సవ సంబరాలకు ప్రణాళికలు రూపొందించాడు సంస్థ అధినేత యశ్ చోప్రా తనయుడు ఆదిత్య చోప్రా. ఇందుకోసం భారీగా బడ్జెట్ కూడా కేటాయించాడు. దీంతో పాటు ఈ ఏడాది వ్యవధిలో తమ సంస్థలో తెరకెక్కుతున్న కొత్త చిత్రాలను వరుసగా రిలీజ్ చేయడానికి కూడా ప్రణాళికలు రచించారు. కానీ కరోనా మహమ్మారి ఆ ప్రణాళికలన్నింటినీ దెబ్బ కొట్టింది. యశ్ రాజ్ సంస్థ నుంచి సినిమాలు ఆగిపోయాయి. ఇక 50వ వార్షికోత్సవ సంబరాలను కూడా సరిగా జరుపుకోలేని పరిస్థితి తలెత్తింది. కొన్ని నెలల కిందట కరోనా ప్రభావం తగ్గి నార్మల్సీ దిశగా అడుగులు పడుతుండటంతో కొత్తగా ఈ ఏడాది సంస్థ నుంచి ఐదు సినిమాల రిలీజ్ డేట్లను అనౌన్స్ చేయడంతో పాటు 50వ వార్షికోత్సవ సంబరాలను భారీ ఎత్తున నిర్వహించాలని ఆదిత్య చోప్రా నిర్ణయించాడు. కానీ మళ్లీ కరోనా సెకండ్ వేవ్ దెబ్బకు ఈ ప్రణాళికలు దెబ్బ తిన్నాయి. సినిమాల రిలీజ్ సంగతి అయోమయంలో పడింది.ఐతే ఈ కష్ట కాలంలో ఆదిత్య చోప్రా ఓ మంచి నిర్ణయం తీసుకున్నాడు. యశ్ రాజ్ ఫిలిమ్స్ 50వ వార్షికోత్సవ సంబరాలకు కేటాయించిన కోట్ల రూపాయల బడ్జెట్ను మంచి పనుల కోసం మళ్లించాడు. ఈ డబ్బులతో యశ్ రాజ్ కిచెన్ పేరుతో ఒక హోటల్ మొదలుపెట్టి ముంబయి గుర్గావ్లో పలు ప్రాంతాల్లో కోవిడ్ నియంత్రణ కోసం కష్టపడుతున్న ఫ్రంట్ లైన్ వర్కర్లకు క్వారంటైన్ సెంటర్లలో కరోనాతో పోరాడుతున్న రోగులకు ఈ సంక్షోభ సమయం ముగిసేంత వరకు మూడు పూటలా భోజనం పెట్టాలని నిర్ణయించారు. అలాగే 'యశ్ చోప్రా సాథివ పేరుతో ఒక వెబ్ సైట్ ఏర్పాటు చేసి అందులో దరఖాస్తు చేసుకున్న సినీ కార్మికులకు ఆర్థిక సాయం కూడా అందజేస్తున్నారు. అందరూ సోనూ సూద్ స్థాయిలో సాయం చేయలేరు కానీ.. తమకు కుదిరిన మేర ఇలా కరోనా బాధితులు పోరాట యోధులకు సాయపడటం అభినందనీయం.

# బాక్సాఫీస్ బరిలో ముగ్గురు సీనియర్ స్టార్ హీరోలు నిలిస్తే..!




టాలీవుడ్ కు నాలుగు మెయిన్ పిల్లర్స్ గా స్టార్ హీరోలు చిరంజీవి - నాగార్జున - బాలకృష్ణ - వెంకటేష్ కొన్నేళ్లపాటు ఇండస్ట్రీని ఏలారు. ఇప్పుడు చాలా మంది నవతరం హీరోలు వచ్చిన తర్వాత 60 ప్లస్ ఏజ్ హీరోలందరూ సీనియర్ స్టార్ హీరోలుగా కొనసాగుతున్నారు. అయినప్పటికీ యంగ్ హీరోలకు పోటీగా సినిమాలు చేస్తూ సత్తా చాటుతున్నారు. ఒకప్పుడు ఫెస్టివల్ సీజన్స్ వచ్చాయంటే బాక్సాఫీస్ బరిలో నువ్వా నేనా అంటూ వీళ్ళ సినిమాలే ఉండేవి. దశాబ్దాలుగా బాక్సాఫీస్ ప్రత్యర్థులుగా ఉన్న ఈ నలుగురు సీనియర్ హీరోల్లో ఇప్పుడు చిరు - బాలయ్య - వెంకీ ఒకే సీజన్ లో పోటీ పడే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.కరోనా సెకండ్ వేవ్ నేపథ్యంలో విడుదల తేదీలను ప్రకటించిన సినిమాలన్నీ ఒక్కొక్కటిగా వాయిదా పడుతున్నాయి. అయితే రాబోయే రోజుల్లో మళ్ళీ సాదారణ పరిస్థితులు వస్తే ఎన్నడూ లేని విధంగా పెద్ద సినిమాల మధ్య క్లాషెస్ ఏర్పడే అవకాశం ఉంది. మెగాస్టార్ చిరంజీవి - మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కలిసి నటిస్తున్న ccఆచార్యcc చిత్రాన్ని అన్నీ బాగుంటే మే 13న విడుదల చేయాల్సింది. కానీ వాయిదా పడింది. అయితే కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని దసరా పండుగ సందర్భంగా విడుదల చేసే అవకాశం ఉందని అంటున్నారు.అలానే విక్టరీ వెంకటేష్ హీరోగా శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ థ్రిల్లర్ cనారప్పc ని మే 14న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అప్పుడే cఆచార్యc కు పోటీగా నిలుస్తాడేమో అని అందరూ అనుకున్నారు. అయితే కోవిడ్ కారణంగా పోస్ట్ పోన్ చేశారు. cఅసురన్c రీమేక్ గా వచ్చిన cనారప్పc ను కూడా దసరా బరిలో నిలిపే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక నందమూరి బాలకృష్ణ - డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్ లో వస్తున్న హ్యాట్రిక్ మూవీ cఅఖండc ని మే 28న విడుదల చేస్తామని చెప్పారు. ప్రస్తుతానికి అధికారికంగా ప్రకటించినప్పటికీ.. పరిస్థితులు చూస్తుంటే బాలయ్య సినిమా కూడా వాయిదా పడనుంది. అంతేకాక cఅఖండc కూడా దసరా సీజన్ నే టార్గెట్ చేసే ఛాన్సెస్ ఉన్నాయి.ఇలా ముగ్గురు సీనియర్ స్టార్ హీరోలు విజయదశమి బాక్సాఫీస్ వార్ లో దిగుతారని ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చించుకుంటున్నారు. మరోవైపు cఆర్.ఆర్.ఆర్c అక్టోబర్ కి ఇంకా అవకాశం ఉందని ఎన్టీఆర్ చెబుతున్నారు. అలానే దసరా బెర్త్ కన్ఫర్మ్ చేసుకోవాలని cపుష్పc పార్ట్-1 చూస్తోంది. ఇక cకేజీఎఫ్ 2c కూడా ఫెస్టివల్ సీజన్ కు కర్చీఫ్ వేయాలని చూస్తోంది. మరి అప్పటికి పరిస్థితులు చక్కబడి ఏయే సినిమాలు దసరా బరిలో దిగుతాయో చూడాలి.

# మాస్ రాజా ఖిలాడి పై క్రేజీ న్యూస్..!

టాలీవుడ్ మాస్ రాజా రవితేజ.. ఈ ఏడాది సినిమాల విషయంలో జోరు పెంచాడు. అదే జోష్ లో ప్రస్తుతం cఖిలాడిc అనే యాక్షన్ థ్రిల్లర్ మూవీ చేస్తున్నాడు. వరుసగా నాలుగు ఫ్లాప్ సినిమాల అనంతరం క్రాక్ సూపర్ హిట్ ఖాతాలో పడేసరికి మాస్ రాజా చాలా కాన్ఫిడెంట్ గా సినిమాలు లైన్ లో పెట్టేసాడు. నిజానికి ఈ ఏడాది ప్రారంభంలో కరోనాకు భయపడి హీరోలు - మేకర్స్ సినిమాలను రిలీజ్ చేసేందుకు వెనకాముందు ఆలోచిస్తున్న టైంలో క్రాక్ మేకర్స్ ధైర్యంగా సినిమా రిలీజ్ చేశారు. యాభైశాతం ఆక్యూపెన్సితో సినిమా రికార్డు స్థాయి వసూళ్లు సొంతం చేసుకుంది.క్రాక్ విజయంతో తెలుగులో మిగతా సినిమాలకు కూడా ధైర్యం లభించి రిలీజ్ అయ్యాయి. పలువురు హిట్స్ కూడా అందుకున్నారు. ప్రస్తుతం దేశంలో కరోనా ఉధృతి పెరిగే




సరికి ఇండస్ట్రీలో సినిమా షూటింగ్స్ నిలిచిపోయి సినిమా రిలీజ్ డేట్స్ వాయిదా పడిపోయాయి. అయితే ఇటీవలే మాస్ రాజా ccఖిలాడిcc కూడా వాయిదా పడింది. సినిమా రిలీజ్ డేట్ వాయిదా వేసినట్లు ఇదివరకే మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. కరోనా సమయం అయినప్పటికీ మాస్ రాజా cఖిలాడిc మూవీ మే 28న రిలీజ్ చేయాలనీ అనుకున్నారు. కానీ సినిమా ఇండస్ట్రీలన్ని నిలిచిపోయే సరికి ఖిలాడి కూడా వాయిదా పడింది.అయితే తాజాగా ఖిలాడి సినిమా గురించి ఓ క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అదేంటంటే.. ఖిలాడి మూవీ రిలీజ్ ఎప్పుడో తెలియదు కానీ ఈ మూవీ డిజిటల్ రైట్స్ మాత్రం అమెజాన్ ప్రైమ్ వారికీ అమ్ముడైనట్లు టాక్ నడుస్తుంది. ఇది ప్రస్తుతం పుకారు మాత్రమే నిజామా కాదా అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఈ యాక్షన్ ఖిలాడి మూవీని రమేష్ వర్మ రూపొందిస్తుండగా.. డింపుల్ హయాతి - మీనాక్షిచౌదరి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే సినిమా టీజర్ ప్రేక్షకులలో భారీ అంచనాలు నెలకొల్పింది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. చూడాలి మరి త్వరలోనే రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తారేమో.. కానీ ఇండస్ట్రీలో మాత్రం జులైలో అన్నట్లు టాక్ వైరల్ అవుతోంది.

# ఇండస్ట్రీలో కలర్ గురించి కామెంట్ చేసేవారు: యువహీరోయిన్

తెలుగు ఇండస్ట్రీ అనేది ఇప్పుడు దేశవ్యాప్తంగా పరిచయం అయిపోయింది. ఇదివరకులా కాకుండా ఇప్పుడు తెలుగు నుండి కూడా ఎన్నో సినిమాలు బయటికి వెళ్తున్నాయి. బయట సినిమాలు తెలుగులో రీమేక్ అవుతున్నాయి. కానీ ఇంకా ఎక్కడి ఇండస్ట్రీలో అక్కడి వారు అవకాశాలు పొందేందుకు కష్టపడుతూనే ఉన్నారు. తెలుగు ఇండస్ట్రీలో తెలుగు అమ్మాయిలకే అవకాశాలు దొరకడం కరువు ఐపోయాయని కొందరు హీరోయిన్లను చూస్తే అర్థమవుతుంది. ఆ కోవలో ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న వారు కూడా ఉంటారు. చాందిని చౌదరి అనే



తెలుగమ్మాయి ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ గా కొనసాగుతుంది.అలాగే కొన్నేళ్లుగా యూట్యూబ్ నుండి సినిమాలవైపు కెరీర్ మలుచుకున్న చాందిని.. ఇన్నేళ్లకు ఓ సరైన ట్రాక్ లో ఉందని ఆమె భావిస్తుంది. అయితే కెరీర్ తొలినాళ్లలో ఆమె ఎలాంటి అవమానాలు ఎదుర్కొంది అనే విషయాలు చాలా ఇంటర్వ్యూలలో చెప్పింది. ప్రస్తుతం చాందిని చెప్పిన పలు ఆసక్తికరమైన విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవలే కలర్ ఫోటో అనే సినిమాతో మంచి హిట్ అందుకుంది చాందిని. లాక్డౌన్ సమయంలో ఓటిటి రిలీజ్ అయినటువంటి కలర్ ఫోటో మూవీ విమర్శకుల ప్రశంసలు కూడా దక్కించుకొని చాందినికి మంచి పేరు తీసుకొచ్చింది.అయితే చాందిని మాట్లాడుతూ.. పరభాషా హీరోయిన్స్ కంటే టాలీవుడ్ ఇండస్ట్రీలో అవకాశాలు పొందాలంటే తెలుగు అమ్మాయిలే ఎక్కువగా కష్టపడాల్సి ఉంటుంది. ఒకవేళ కష్టపడినా అవకాశం వస్తుందనే గ్యారంటీ లేదు. ఇప్పటివరకు నేను కొన్ని సినిమాలైనా చేసాను. కానీ నాకంటే ముందుగా ఇండస్ట్రీలో అడుగుపెట్టి ఇంకా అవకాశాలకోసం ట్రై చేస్తున్నవారు చాలామంది ఉన్నారు. అయితే కెరీర్ లో ఏదైనా వివక్షకు గురయ్యారా అనే ప్రశ్నకు స్పందించి.. అవును కెరీర్ కొత్తలో కొంతమంది ccనువ్ ఏమంత కలర్ లో లేవుcc అని కామెంట్స్ చేసినట్లు చెప్పుకొచ్చింది. ఇండస్ట్రీలో ఇంకా వర్ణ వివక్ష నడుస్తుందా అని తనకే ఆశ్చర్యం కలిగిందని చెబుతోందట ఈ కలర్ ఫోటో చిన్నది. ప్రస్తుతం సినిమాలతో పాటు వెబ్ సిరీస్ లలో కూడా నటిస్తున్నట్లు తెలిపింది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**